

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 24, జూన్ 2025 16 పేజీలు


## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలు..



### విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో మత్తు పదార్థాల విక్రయాలను నిషేధం

### డాక్టర్ శబరీష్ ఐపిఎస్,జిల్లా ఎస్పీ.

వివరాలు 6 లో..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త : ములుగు జిల్లాలోని విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న దుకాణాలు,వ్యాపార సముదాయాలలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## రాజుపేటలో కొనసాగుతున్న అక్రమ ఇండ్ల నిర్మాణాలు

### పట్టించుకోని అధికారులు | ప్రభుత్వ చట్టాలకు తూట్లు


నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాన్ని ఆనుకొని ఉన్న రాజుపేట ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాల నిర్మాణం యదేచ్ఛగా కొనసాగుతుంది. మండలంలో ఒకే ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో 1/70 పెసా చట్టం ఉంటుంది. ఈ గ్రామంలో ఉన్న ప్రత్యేక నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికి అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. పెసా చట్టం అమలులో ఉన్న రాజుపేటలో వారసత్వంగా వస్తున్న భూములను వారి కుటుంబాలకు చెందిన వారే అనుభవించాల్సి ఉంటుంది.

2వ పేజీలో...

### ప్రజలకు సేవ చేసినందుకే

## రాష్ట్ర స్థాయిలో గుర్తింపు..



2వ పేజీలో...

పదవితో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు

మేడిపల్లి నుండి కాటారం వరకు భారీ బైక్ ర్యాలీ..

కాటారంలో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

అడుగడుగున పూలమాలలతో శ్రీనుబాబు ఘన స్వాగతం











## సౌకర్యాలు లేవు.. చదువు సాగేదెట్లా..

సింగరేణి పాఠశాలలో అన్ని అసౌకర్యాలే

శిథిలావస్థలో పాఠశాల గదులు

కానరాని బోధనా సిబ్బంది

బస్ సౌకర్యం సైతం లేని పరిస్థితి

2లో









# రాజుపేటలో కొనసాగుతున్న అక్రమ ఇండ్ల నిర్మాణాలు

## - పట్టించుకోని అధికారులు - ప్రభుత్వ చట్టాలకు తూట్లు

నర్సంపేట, జూన్ 26, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాన్ని ఆనుకొని ఉన్న రాజుపేట ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ కట్టడాల నిర్మాణం యదేచ్ఛగా కొనసాగుతుంది. మండలంలో ఒకే ఏజెన్సీ గ్రామమైన రాజుపేటలో 1/70 పెసా చట్టం ఉంటుంది. ఈ గ్రామంలో ఉన్న ప్రత్యేక నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు. పెసా చట్టం అమలులో ఉన్న రాజుపేటలో వారసత్వంగా వస్తున్న భూములను వారి కుటుంబాలకు చెందిన వారే అనుభవించాల్సి ఉంటుంది. కాని ఈ గ్రామం నుంచి 365 జాతీయ రహదారి పోవడంతో ఈ ప్రాంతంలో ఉన్న భూములకు డిమాండ్ పలికి రియల్ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. జాతీయ రహదారికి ఇరువైపుల షాపింగ్ కాంప్లెక్స్‌లతో పాటు విచ్చలవిడిగా నివాస గృహాలను సైతం నిర్మిస్తున్నారు. ఇండ్లు నిర్మించుకోవాలంటే స్థానిక గ్రామ కార్యదర్శి అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. కార్యదర్శి పెసా చట్టాలకు లోబడి ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. కాని రెండు మూడేండ్ల నుంచి ఈ ప్రాంతమంతా రియల్ ఎస్టేట్‌లకు వరంగా మారి అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. విల్చవిడిగా వెలుస్తున్న ఇండ్ల నిర్మాణాలను అడ్డుకోవాల్సిన కార్యదర్శి ఇండ్ల నిర్మాణంతో నాకు ఎలాంటి సంబంధం లేదని నేను ఎవరికి అనుమతి ఇవ్వలేదని దాటవేస్తున్నారు. రోజుల తరోజులు గడిచిపోతుండగానే రోడ్లకు ఇరువైపుల పెద్ద పెద్ద భవంతులు నిర్మాణం అవుతున్నాయి. పట్టణానికి కూతవేటులో ఉన్న రాజుపేటను పై అధికారులు ఎవరు కన్నెత్తి చూడక పోవడం విడ్డూరంగా ఉందని పలువురు భావిస్తున్నారు. అనుమతి లేని ఇండ్లకు ఇంటి నెంబర్లు ఎవరు ఇస్తున్నారు. అనే ప్రశ్న తలెత్తుతుంది. ఇల్లు నిర్మించుకోవాలంటే గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేసుకొని అనుమతి పొందిన తర్వాతే నిర్మించుకోవాల్సి ఉండగా ఎవరికి వారే ఇష్టారాజ్యంగా ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఇట్టి విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిరామ్‌ను ప్రభాతవార్త వివరణ కొరగా తాను ఎవరికి అనుమతి ఇవ్వలేదని ఇల్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇచ్చామని తన వాటను ఎవరు ఖాతరు చేయడం లేదని అంటున్నారు. ఇదిలా ఉంటూ ఇంటి నెంబర్ కోసం ఇల్లు నిర్మించుకునే వారు అధికారులకు డబ్బులు ఇస్తున్నామని బాహాటంగా చెబుతున్నారు. మండల స్థాయి అధికారులు కాని, జిల్లా అధికారులు కాని అక్రమ ఇండ్ల నిర్మాణాల వైపు ఒక్కసారి కూడా కన్నెత్తి చూడక పోవడం వెనుక ఆంతర్యం ఏమిటని పలువురు భావిస్తున్నారు. ఇంటి నెంబర్ కోసం రూ.50వేల నుంచి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ అక్రమ వసూళ్ల ఎవరు చేస్తున్నారు. ఎవరెవరికి ఎంతెంత వాటా పోతుందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను కాపాడాల్సిన అధికారులు ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరించడం వెనుక పెద్ద మతలాబే ఉందనే అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. చూస్తుండగానే ఇంటి నిర్మాణాలు, పూర్తి అవుతున్నాయి. ఎలాంటి అనుమతి లేని ఇండ్లకు విద్యుత్



సౌకర్యం కూడా కల్పించడం హాస్యాస్పదంగా ఉంది. కొంత మంది ఇండ్ల నిర్మాణం యజమానులను పలకరించగా ఇంటి నెంబర్ కోసం తాము అధికారులకు డబ్బులు ఇచ్చామని చెబుతున్నారు. పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో లెక్క లేకుండా ఇండ్ల నిర్మాణం కొనసాగుతూనే ఉంటుంది. ప్రభుత్వ భూములు, అసైన్డ్, ఏజెన్సీ భూములను రక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు కనీసం పట్టించుకోక పోవడం వెనుక ఉన్న కారణం ఏమిటో అర్థం అవడం లేదు. ఇప్పటికైనా అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలను ఆపాల్సిన అవసరం ఉందని పలువురు వాపోతున్నారు.

### -రూ.లక్ష కొట్టు ఇంటి నెంబర్ పట్టు....

ఇదిలా ఉంటే ఏజెన్సీ ఏరియాలో నిర్మించుకుంటున్న ఇంటికి ఇంటి నెంబర్ కావాలంటే రూపాయలు లక్ష వరకు ముడుపులు ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలుస్తుంది. కొంత మంది మధ్యదళారీలు ఇంటి నెంబర్ ఇస్తామంటూ ఇందుకు లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని మాయమాటలు చెప్పి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పంచాయతీ కార్యదర్శి తనకు ఎలాంటి సంబంధం లేదని తన మాట ఎవరు వినడం లేదని దాటవేస్తుండగా మరి కట్టుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్ ఎవరు ఇస్తారో అని ప్రశ్నార్థకంగానే మారింది. ఇటు జాతీయ రహదారి ఉండగా నర్సంపేట నుంచి పాఖాలకు పోతున్న రహదారి సైతం రాజిపేట ఏజెన్సీ గ్రామం చెంతనే ఉంటుంది. ఈ రోడ్డుకు ఇరువైపుల కూడా ఇండ్లు వెలుస్తున్నాయి. ఈ గ్రామానికి చెందిన రెండు ప్రధాన రోడ్ల వైపు నిర్మిస్తున్న ఇండ్లకు ఇంటి నెంబర్ కోసం మధ్య దళారీలు డబ్బులు వసూలు చేసి అక్రమంగా ఇంటి నెంబర్లు ఇప్పిస్తున్నట్లు తెలుస్తుంది. అక్రమంగా వసూలు చేస్తున్న డబ్బులు ఎవరెవరికి ఎంత వాటా పోతుందనే సందిగ్ధం పలువురిలో నెలకొంది.

**తక్షణమే విచారణ జరిపిస్తా : జిల్లా పంచాయతీ అధికారి కల్పన**

రాజుపేట ఏజెన్సీ గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణంపై డీపీవో కల్పనను వివరణ కోరగా తక్షణమే విచారణ చేయించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ప్రజలకు సేవ చేసినందుకే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు..

పదవితో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు

మేడిపల్లి నుండి కాటారం వరకు భారీ బైక్ ర్యాలీ..

కాటారంలో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

-అడుగడుగున పూలమాలలతో శ్రీనుబాబు ఘన స్వాగతం

**కాటారం, జూన్ 23, ప్రభాతవార్త :** మంథని నియోజవర్గంలో ప్రజలకు సేవ చేసినందుకు రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ అభివృద్ధికి పాటుపడాలని సీఎం రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌ల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించినట్లు దుద్దిళ్ల శ్రీనుబాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి నుండి కాటారం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మేడిపల్లి గ్రామం నుండి కాటారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్వాపూర్, చింతకాని మూలమలుపు వద్ద శ్రీపాదరావు విగ్రహాలకు అదేవిధంగా గారేపల్లి కూడలిలో అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. మంథని నియోజకవర్గంలో పదవి లేకుండా ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించాలని ఐకముందు ప్రధాన కార్యదర్శి పదవితో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని దివంగత నేత శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్‌బాబు అండ దండలతో వారి ఆశయ సాధనకు కృషి చేస్తానని శ్రీనుబాబు పేర్కొన్నారు. మహాముత్తారం, కాటారం, భూపాలపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శీనుబాబుకు ఒక్కొక్కరుగా శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నాయకులు కొట్టె శ్రీహరి, చీమల రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, భూపెల్లి రాజు, గడవేని దేవేందర్, మంత్రి ప్రభాకర్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సౌకర్యాలు లేవు.. చదువు సాగేదెట్లా...

సింగరేణి పాఠశాలలో అన్ని అసౌకర్యాలే....

శిథిలావస్థలో పాఠశాల గదులు......

కానరాని బోధనా సిబ్బంది.....

బస్ సౌకర్యం సైతం లేని పరిస్థితి

భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల పిల్లల విద్యా ప్రమాణాల పెంపుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు ఉన్నతాధికారులు ఇస్తున్న ప్రకటనలు నూటికి నూరు శాతం అసత్యమని నిర్ధారణ అయింది. ప్రతి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చేస్తున్న ప్రకటనలు బూటకమని స్పష్టం అవుతుంది. విద్యా సంవత్సరం ప్రారంభం అయినప్పటికీ నేటి వరకు సింగరేణి ఉన్నత పాఠశాలలో అనేక సమస్యలు కొలువుదీరాయి. 2004లో సింగరేణి కార్మికుల పిల్లల కోసం భూపాలపల్లి ఏరియాలో ప్రారంభం అయిన సింగరేణి ఉన్నత పాఠశాలలో అన్ని సమస్యలు దర్శనమిస్తున్నాయి. భూపాలపల్లి సింగరేణి స్కూల్ మొదలై 10 రోజులు గడుస్తున్నా బస్సు సదుపాయం లేనందున విద్యార్థులు రావటం లేదు. గత విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య 368 మంది ఉండగా నేడు కేవలం 50 మంది మాత్రమే పాఠశాలకు హాజరు అవుతున్నారు. పాఠశాలకు పలు కాలనీల నుండి కార్మికుల పిల్లలు పాఠశాలకు హాజరు కావాల్సి ఉంది. గత విద్యా సంవత్సరంలో పాఠశాలకు రెండు బస్‌లు విద్యార్థులను చేరవేసేందుకు ఏర్పాటు చేయగా విద్యా సంవత్సరం ఆరంబం అయినా నేటి వరకు బస్ సదూపాయం లేకుండా పోయింది. టెండర్ వేసినప్పటికి ఎడ్యుకేషనల్ సొసైటి ఇప్పటి వరకు టెండర్‌కు ఆమోదం ఇవ్వలేదు. 1వ తరగతి నుండి 10 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన జరగాల్సిఉండగా ఇప్పటి వరకు కేవలం 8మంది ఉపాద్యాయులు, ఐదుగురు తాత్కాలిక ఉపాద్యాయులు అడహక్ పద్దతిలో వస్తున్నారు. ఫిజిక్స్, సోషల్, ఇంగ్లీష్ ఉపాద్యాయులు లేరు. స్కూల్‌లో టీచర్ల కొరత దృష్ట్యా టీచర్లను సెలెక్ట్ చేసి కార్పోరేట్‌కు పంపినా నేటి వరకు అనుమతి రాలేదు. 2004లో బ్యారక్స్‌లలో ఏర్పాటు చేసిన పాఠశాల నేడు వర్షాలతో గదులకు నీరు వచ్చి చేరుతున్నది. గతంలో కొనసాగి మూతపడిన పాఠశాలల లైబ్రరీలకు చెందిన పాత పుస్తకాలను మాత్రమే వంపటం జరిగింది. పాత ఫర్నిచర్, పాత పుస్తకాలు లైబ్రరీలో దర్శనమిస్తున్నాయి. కంప్యూటర్‌లు పాత వాటిని మాత్రమే ఉండగా అవి సరిగా పనిచేయటం లేదు సరికదా కంప్యూటర్ విద్యను నేర్పే టీచర్‌లు లేరు.

### క్షుసదూపాయాలు కల్పించాలని డిమాండ్..

సింగరేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే ప్రధానంగా బస్ సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయటంతో పాటు కంప్యూటర్ విద్యను అందించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెడితే స్కూల్‌లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందంటున్నారు. పాఠశాలకు ప్రత్యేక భవనం అన్ని హంగులతో నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో నూరు శాతం 500పైగా మార్కులు సాధించగా అరకొర సదూపాయాల నడుమ విద్యాబోధన ఎలా సాగుతుందని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సింగరేణి పాఠశాలలో సదూపాయాల కల్పనకు ఉన్నతాధికారులు దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యా ప్రమాణాలను మెరుగు పరచటం కోసం కార్మిక సంఘాలు సైతం చొరవ చూపాలని సింగరేణి కార్మిక కుటుంబాలు కోరుతున్నారు.

# ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండలంలోని నల్లగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో సోమవారం జాతీయ క్వాలిటీ కంట్రోల్ వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్, మందుల నిల్వలు, ఐఈసి మెటీరియల్, హెర్బల్ మొక్కలు, యోగా ఏరియా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జాతీయ క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికెట్ పొందడం మూలంగా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో మౌలిక సదుపాయాలు, అత్యవసరం మందులు, రోగి భద్రత వంటి అభివృద్ధి కార్యక్రమాలు పెంపొందుతాయని, దీని మూలంగా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో 9 ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లలో క్వాలిటీ కంట్రోల్ అసెస్మెంట్ వర్చువల్ అసెస్మెంట్ కార్యక్రమాలు నిర్వహించగా అందులో 7 సెంటర్లు క్వాలిటీ సర్టిఫికేట్ ఉన్నాయని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని అభినందించారు. ఇంకా రెండు సెంటర్లు క్వాలిటీ సర్టిఫికేట్లు పొందాలని తెలిపారు. అనంతరం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలో, నీటి నిలువలపై మూతలు పెట్టుకోవడం, వారానికి ఒకరోజు డ్రమ్ములలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించి నీటి నిల్వల కంటైనర్లన్నీ శుభ్రం చేసుకోవాలని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సాయంత్రం 5 గంటల తర్వాత ఇంటి తలుపులు, కిటికీలను పూర్తిగా మూసివేసి ఉంచాలని, శరీరాన్ని



పూర్తిగా కప్పి పోయే దుస్తులను వాడాలని మొదలగు విషయాల పట్ల అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా చేయాలని, దానితోపాటు వారంలో ఒక ఇంటిని రెండు పర్యాయాల సందర్శనలో ఫీవర్ సర్వే, ఆంటీ లార్వా మేజర్స్ కార్యక్రమాలు నిర్వహించాలని, జ్వరం వచ్చిన ప్రతి వ్యక్తికి ఆడిటి పరీక్షలు నిర్వహించాలని, వెంటనే వారికి మందులు పంపిణీ చేసి జ్వర పీడితులు మందులు వాడేటట్లు చూడాలని, అవసరమైతే ఆ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. శ్రీకాంత్, శిశుఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం అధికారి డా. రణధీర్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డా.పార్వతి, డా.అనిత, డా.సంఘమిత్ర, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డా.శ్రీనివాస్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, సంపత్ రావు, డిపిఎం సంజీవరావు, సాంబయ్య, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, పి హెచ్ ఎన్ శోభా, జితేందర్ సూపర్వైజర్ ఫార్మసి ఆఫీసర్ పుష్పకుమారి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజావాణి దరఖాస్తుల వివరములు.

**భూ సమస్యలు 23,గృహ నిర్మాణ శాఖ 15,ఉపాధి కల్పనకు 01,పెన్షన్ 02,ఇతర శాఖలకు సంబంధించినవి 15.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి లతో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్క రించాలని, ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా



పరిష్కరించాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 23, గృహ నిర్మాణ శాఖకు 15, ఉపాధి కల్పనకు 01, పెన్షన్ 02, ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని పరిశీలించిన అనంతరం సమావేశ మందిరంలోనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్



**ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దరఖాస్తులు తప్ప అమలుకు నోచుకోవడం లేదని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయకుండా వెంటనే రుణాలు మంజూరు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రత్నం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి రుణాలు అందించాడానికై రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రూ. 50వేల నుండి రూ.5 లక్షల వరకు రుణాలను ఇస్తామని 6వేల కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. ఈ పథకానికి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు 16 లక్షలా 25వేల మంది వరకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున రాజీవ్ యువ వికాస్ పతకం లబ్దిదారులకు నిధులను మంజూరు చేస్తామని ప్రచారం చేసి వాయిదా వేసిందన్నారు. ప్రభుత్వం నిరక్ష ్యం చేయకుండా కాలయాపన చేయకుండా రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన లబ్దిదారుల అందరికి రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరు చేసి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ గారిని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ముఖ్య నాయకులు నరేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా చేయాలని ధర్నా

*ములుగు, జూన్ 23, ప్రభాతవార్త :*



ములుగు మండలంలోని జంగాల పెల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రెండు లక్షల లోపు రుణాలన్నింటిని మాఫీ చేయాలని పంట రుణాలు అన్నింటిని రెన్యువల్ చేయాలని పహాని నకల్ ద్వారా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కనుక యూనియన్ బ్యాంకు పరిధిలోని సుమారు 25 గ్రామాలు ఏజెన్సీ గ్రామాలు కనుక నీటి వసతి లేక పంటలు దిగుబడి రాక రైతులు అప్పుల పాలు అవుతున్నారనీ అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని. పంట రుణాలను ఈ సంవత్సరం రెన్యువల్ చేయాలని. ములుగు జిల్లాలో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని కావున పాణి నకల్ ద్వారా తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. కేవలం ఆయా బ్యాంకుల పరిధిలో రైతులకు 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అయినాయని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని లేనిచో రైతాంగం ఎన్నికల్లో బుద్ధి చెప్తారని ఆయా ప్రభుత్వాలను హెచ్చరించారు. ధర్నా అనంతరం యూనియన్ బ్యాంక్ జంగాలపల్లి మేనేజర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా వినతిపత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు. మంకిడి కృష్ణయ్య. ఆర్ బిక్షపతి. ఆవుల ఐలయ్య. ఎండి అబ్దుల్ నబీ. తోట శాంతమ్మ. మహారాజు నారాయణ. లక్షి ్మ. సుమారు 80 మంది రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):




ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్సై చల్లా రాజు ఆధ్వర్యంలో అభయమిత్ర కార్యక్రమం చేపట్టగా ఈ సందర్భంగా ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. అభయమిత్ర పోలీస్ అంటే ప్రజలకు సహాయం చేయడానికి, వారిలో భద్రత భావాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందని, పోలీసులు రూపొందించిన మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం, పోలీసులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నారని, మాదకద్రవ్యాల వల్ల అనర్థాలు జరుగుతాయని, విలువైన జీవితం, ఆరోగ్యం కోల్పోతారని, సామాజిక జీవితం, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉందని, అలాగే వాహనలు నడుపుతూ హెల్మెట్ ధరించకపోతే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సోమవారం పలు ద్విచక్ర వాహనాలకు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందిలు పాల్గొన్నారు.

# రైతులకు రుణమాఫీ ఫ్లెక్సీలు అన్ని గ్రామపంచాయతిల్లో ఏర్పాటు

*మంగపేట జూన్ 23, ప్రభాతవార్త,*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమం లో భాగంగా మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతిల లోని 3975 లబ్ధిదారులకు గాను 36 కోట్ల 43 లక్షల పదివేల 275 రూపాయలు మాఫీ కావడం జరిగింది. ఇందులో భాగంగా లబ్ధిదారుల జాబితా ఫ్లెక్సీలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో ఏఈఓ లు ,పంచాయతీ సెక్రెటరీల సహాయంతో ప్రధాన కూడళ్ళలో ప్రదర్శించడం జరిగిందని వారు పేర్కొన్నారు.



.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చేరాలు వ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, గాయత్రి, మోనిక,భావన పంచాయతీ సెక్రెటరీలు ,వారి సిబ్బంది పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకు సేవ చేసినందుకే రాష్ట్ర స్థాయిలో గుర్తింపు

-పదవితో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా
-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు
-మేడిపల్లి నుండి కాటారం వరకు భారీ బైక్ ర్యాలీ..
-కాటారంలో మిన్నంటిన కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
-అడుగడుగున పూలమాలలతో శ్రీనుబాబు ఘన స్వాగతం



*కాటారం, జూన్ 23, ప్రభాతవార్త*

మంథని నియోజవర్గంలో ప్రజలకు సేవ చేసినందుకు రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ అభివృద్ధికి పాటుపడాలని సీఎం రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌ల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవి స్వీకరించినట్లు దుద్దిళ్ల శ్రీనుబాబు తెలిపారు. సోమవారం భూపాలపల్లి నుండి కాటారం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మేడిపల్లి గ్రామం నుండి కాటారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్వాపూర్, చింతకాని మూలమలుపు వద్ద శ్రీపాదరావు విగ్రహాలకు అదేవిధంగా గారేపల్లి కూడలిలో అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. మంథని నియోజకవర్గంలో పదవి లేకుండా ప్రజలకు అన్ని రకాలుగా సేవలు అందించాలని ఇకముందు ప్రధాన కార్యదర్శి పదవితో మరింత సేవ చేసేందుకు కృషి చేస్తానని దివంగత నేత శ్రీపాదరావు, మంత్రి శ్రీధర్‌బాబు అండ దండలతో వారి ఆశయ సాధనకు కృషి చేస్తానని శ్రీనుబాబు పేర్కొన్నారు. మహాముత్తారం, కాటారం, భూపాలపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శీనుబాబుకు ఒక్కొక్కరుగా శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, నాయకులు కొట్టె శ్రీహరి, చీమల



రాజు, చీర్ల తిరుపతి రెడ్డి, భూపెల్లి రాజు, గడివేని దేవేందర్, మంత్రి ప్రభాకర్‌తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, దుద్దిళ్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

-డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి
-మహదేవపూర్ సిఐ కె. రామచంద్ర రావు

*మహదేవపూర్, జూన్ 23, ప్రభాతవార్త*

'అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం'ను పురస్కరించుకొని ఈనెల20 నుండి 26వరకు నిర్వహించు అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 'హీల్ యువర్ మైండ్ ప్లాంట్ ఏ ట్రీ సే నో టు డ్రగ్స్' అనే నినాదంతో సోమవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మహదేవపూర్ సిఐ కె. రామచంద్ర రావు ఆధ్వర్యంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అవగాహన, పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ రామచంద్రరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు



కాకుండా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతుందన్నారు. అనంతరం సీఐ, ఎస్సైలు విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ఎస్సై పవన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకు పాటుపడాలి..

-విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..
-జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లేశ్వరి
-కాటారం కస్తూరిభాలో ప్లాంటేషన్ డ్రైవ్



**కాటారం, జూన్ 23, ప్రభాతవార్త** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లేశ్వరి తెలిపారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభాలో నాశముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వారం రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కస్తూరిభా గాంధీ విద్యాలయంలో ప్లాంటేషన్ డ్రైవ్‌ను నిర్వహించి సామూహికంగా మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లీశ్వరి హాజరై పాల్గొన్నారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యంగా మా శాఖ పని చేస్తోందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, నాశముక్త భారత్ లక్ష్యాలపై విలువైన సందేశాన్ని అందించారు. మత్తుకు వ్యతిరేకంగా సమాజంలో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలన్నారు. విద్యార్థులకు మత్తుపదార్థాల దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, కేజీబీవీ ప్రిన్సిపాల్ చల్ల సునీత, అధ్యాపకులు, జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## రోడ్లపై పశువులు తిరిగితే గోశాలకే..!

*కాటారం, జూన్ 23, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి కూడలిలో రోడ్లపై పశువులు తిరిగితే మూడు రోజుల పాటు వేచి చూసి గోశాలకు తరలించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సోమవారం ప్రకటనలో పేర్కొన్నాయి. రోడ్లపై పశువులు తిరగడం మూలంగా వాహన దారులకు తీవ్ర ఆటంకాలు అవడంతో పాటు ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని తెలిపారు. కావున సంబంధిత పశు యజమానులు ఇట్టి విషయాన్ని గమనించి అధికారులకు సహకరించడంతో పాటు పశువులను రోడ్లపై తిరగనివ్వకుండా ఇంటి వద్దనే కట్టివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో ప్రమాదాల నివారణకు పాటుపడిన వారవుతారని తెలిపారు.

## మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్..

గంప.రాంబాబు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు.



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త. అబద్ధపు,మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నదని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచినప్పటికీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టారు. గ్రామాలలో, పట్టణాలలోని వాడలు మొత్తం మురికి కుపాన్ని తలపిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మురికి గుంటల వద్ద బ్లీచింగ్ చల్లే నాధుడు కూడా కరువయ్యాడని అన్నారు.వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాలలో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.మంచినీటి బావులలో బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు కలుషితమైన నీటిని తాగవలసి వస్తున్నదని ఆవేదన చెందారు.గ్రామాలలో వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదన్నారు. ఇదేమిటని పంచాయితీ సిబ్బందిని అడిగితే, మాకే ఇప్పటివరకు సరైన జీతం లేదని వాపోతున్నారు. ఇకనైనా అధికారులు నిద్రమత్తు వీడి, గ్రామాలలో పట్టణాలలో పేరుకుపోయిన చెత్త చెదారం తదితర సమస్యలను పరిష్కరించి, పంచాయితీలకు రావలసిన నిధులను తక్షణమే విడుదల చేయవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ తరుపున తాము డిమాండ్ చేస్తున్నామన్నారు.బిఆర్ఎస్ పార్టీ డిమాండ్స్:1. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. 2. సైడ్ కాలువాలలో చెత్తాచెదారం పిచ్చి మొక్కలను తొలగించి బ్లీచింగ్ చల్లించాలి. 3. మంచినీటి బావులు, నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ చల్లించి, వీధిలైట్లు వేయించాలి. 4. ఇండ్లలోని చెత్తను ప్రతిరోజు సేకరించి డంపు యార్డుకు తరలించాలి. 5. దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలి. 6. పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లను నియమించి తక్షణమే అక్కడ సమస్యలను పరిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

## మాకు న్యాయం చేయండి
## బాధితుల వేడుకోలు.

**మంగపేట జూన్ 23, ప్రభాత వార్త.** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్యం డీప్ట్ లో పని చేసే వాడని, కొన్ని సంవత్సరాల క్రితం పక్షవాతం తొ చనిపోయినాడని మా ఆర్థిక పరిస్థితి బాగోలేదు అందుకే కమలాపురం, మంగపేట వాట్సాప్ గ్రూపులో పెట్టడంతో స్పందించిన దాతలు రూపాయలు 10 లక్షల రూపాయల వరకు వచ్చినవి మా తండ్రి కి 4 లక్షల రూపాయల హస్పటల్ లో ఖర్చు పెట్టబడి అయిందని మిగత డబ్బులు మా బాబాయిలూ రాజు, నరేష్ తీసుకున్నారు మా కు వచ్చే ఆస్తి వాటా తీసికొని వేరే వాళ్ళు కు బాలసాని వేంకటేశ్వ ర్లు ,జయకు మా రెండవ బాబాయి రవి బావమరిది తెలగాని సంతోష్ కు 5 గుంటలు, అమ్ముకున్నారని మమల్ని మా బాబాయిలూ బేదిరంచి సంతకాలు పెట్టించు కున్నారని రవి రాజు ,పిన్ని మమత తాత పిచ్చయ్య లపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని మంగపేట తహసిల్దార్ తోట రవీందర్ ను ఆశ్ర యించారు. వెంటనే స్పందించిన రవీందర్ స్థలం కొన్న వెంకటేశ్వర్లు కి కాల్ చేసి మీరు రండి మీ మీద పిర్యాదు వచ్చింది అని చెప్పారు.



# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*రాయపర్తి ప్రభాతవార్త  జూన్ 23*

రాయపర్తి మండలం,పోతిరెడ్డీ పల్లి గ్రామంలో సీజనల్ వ్యాధులు,మరియు పశువులకు వచ్చే దీర్ఘకాలిక రుగ్మతలను,అరికట్టి పశువుల సంరక్షణే లక్ష      ్యంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో, పోతిరెడ్డి పల్లి గ్రామంలోనీ పశు వైద్య శిబిరాన్ని అధికారులతో కలిసి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, పశువులకు మందులను అధికారులు రైతులకు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. పాడి రైతులను ఆదుకోవడానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని,గ్రామీణ ప్రాంతంలోని యువత డైరీ పౌల్ట్రీ లపై దృష్టి సారించాలని తెలిపారు,పాడి రైతులు సొసైటీలోని రైతుల ద్వారా పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని గ్రామంలోని మహిళలు కంపోస్ట్ షెడ్డులను ఏర్పాటు చేసుకొని మండలంలో ఆదర్శ గ్రామంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో. అధికారులు,మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండి కాజమియా,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్,రాయపర్తి మండల మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మొరిపిరాల ఎంపీటీసీ కోఆర్డినేటర్!! మండల ముఖ్య నాయకులు నంగునూరీ అశోక్ కుమార్, నాయకులు కొండం రామ్ నర్సింహారెడ్డి మందపురి మహేందర్,చిర్ర మల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, మందపురి అశోక్,రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

*పరకాల జూన్ 23( ప్రభాత వార్త)*

తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో కట్టి ప్రపంచ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తెచ్చిన ప్రాజెక్టు అని,కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేసి కేసీఆర్ పేరు ప్రతిష్టలను దెబ్బతినే విధంగా చేశారని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేసి కేసీఆర్ ను విచారణ పేరుతో వేధించడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలుపై గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని, పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను అమలుపరిచి తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పని చేసిందని, కెసిఆర్ నాయకత్వంలో ప్రతి ఇంటికి లబ్ది చేరే విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై కుట్రలు, కుతంత్రాలతో కేసులు నమోదు చేస్తూ తెలంగాణ ప్రజలకు చేసిన హామీలను, ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎదుర్కొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిల పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఎప్పటికైనా తెలంగాణకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష అని బండి సారంగపాణి పేర్కొన్నారు.



## డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం



*పరకాల జూన్ 23 (ప్రభాత వార్త*

)ప్రతి ఒక్కరు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరంగి సంతోష్ కుమార్ హాజరై మొక్కలు నాటి శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసంగ్ వ్యవస్థాపకులు మానవత వాది దేశం కోసం దేశ రక్షణ కోసం అనేకమైన సేవలు చేసినటువంటి గొప్ప మహా నాయకుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అన్నారు. వారి అడుగుజాడల్లో, వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడానికి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలాగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్, మాజీ పరకాల మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి, పట్టణ ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, నాయకులు మారేడుగొండ భాస్కరాచారి, కుక్కల విజయ్ కుమార్, వెళిశెట్టి శారద, దంచనాదుల కిరణ్ కుమార్, కానుగుల గోపీనాథ్, కుంట మల్ల గణేష్, దాసరి వెంకటేశ్వర్లు, ముత్యాల దేవేందర్, మేకల ప్రవీణ్, తడక విక్రం,వనం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ పల్లి లో పొగాకు ఉత్పత్తులు పట్టివేత

*జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కుమార్ పల్లి ఏరియాలో నివాసముంటున్న రాజ్ పురోహిత్ మహేందర్ మరియు రాజ్ పురోహిత్ మోడ్ సింగ్ అనే వ్యక్తులు తమ ఇంటి ఆవరణలో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిలువ ఉంచి అమ్ముతున్నరని సమాచారంతో దాడి చేయగా సుమారు 3 లక్షల 20 వేల రూపాయల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితుడు మోడ్ సింగ్ అదే ఏరియాలో కిరాణా షాపు నడుపుతూ వివిధ దుకాణాలకు ఇట్టి నిషేధిత ఉత్పత్తులను సరఫరా చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నాడని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు పట్టుకున్న క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్, రావుస్, మహిపాల్ మరియు మహిళ ఏ ఎస్సై కమల సిబ్బంది కారుణ్య, రమ్య లను సిఐ గారు అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మిన నిల్వ ఉంచిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ మచ్చ శివకుమార్ హెచ్చరించారు.






## వర్షాలు లేవాయె! భారీ ఎండలేనాయ్ అన్నదాత ఆశలు ఆవిరేనా

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల ప్రాంత రైతులు దుక్కులు దున్ని సేద్యానికి రంగం సిద్ధం చేసుకున్నారు. రోహిణి కార్తెలో కురిసిన రెండు మూడు మామూలు వర్షానికే రైతులు ఖరీఫ్ సీజన్ సన్నద్ధమయ్యారు. కొన్ని దుక్కుల్లో పత్తి విత్తనాలను నాటారు. అవి మాడిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే జూన్ నెల నుంచి ఐదు రోజులపాటు వర్షాలు కురుస్తాయని, భారీ నుంచి అతి భారీ వర్షాలు ఈదురు గాలులు 40 50 కిలోమీటర్ల వేగంతో వేస్తాయని ప్రకటిస్తోంది. పరకాల ప్రాంతంలో అందుకు భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వర్షాలకు బదులు భారీ ఎండలు దంచి కొడుతున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా ఎండల తీవ్రత ఊపిరి పీల్చకుండా చేస్తోంది. ఒకవైపు ఉక్కపోత మరోవైపు దోమలమోత. దరిమిలా రాత్రిపూట నిద్రకరువు. విభిన్న తరహా వాతావరణ పరిస్థితులతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. రోహిణి కార్తెతో కురిసిన వర్షాల వల్ల వాతావరణం చల్లబడుతుందని ఆశించిన జనాలకు భారీ ఎండలు శాపంగా మారాయి. అలాగే రోహిణి కార్తెలో వర్షాలు కురిస్తే పంటలు త్వరగా వస్తాయని రైతులు చెబుతుంటారు. అలాంటిది తొలకరితో మురిపించిన వర్షాలు వర్షించడం లేదు. వర్షాల కోసం రైతులు కాకులు గూళ్ళు కట్టుకోవడానికి పట్టుకెళ్లే కట్టె పుల్లలను ముందు భాగంలోనా? మధ్యలోనా, చివరి భాగంలోనా అని పరీక్షి      స్తున్నారు. ముందు భాగమైతే ప్రారంభ దశలోనే, మధ్యభాగం వర్షాకాల మధ్యలో చివరిగా పడితే కాలాంతంలో వర్షాలు కురుస్తాయని నమ్మకంగా చెబుతున్నారు. ఒకవైపు వాతావరణ శాఖ చేస్తున్న ప్రకటనలోనే వాస్తవాలు లేవని అలాంటిది కాకి పుల్లలను తీసుకెళ్లే తీరును ఎవరు నమ్ముతారనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు.భానుడి భగభగలను వరుణుడే నియంత్రించగలడని నిస్పృహగా అంటున్నారు.

## అన్నదాతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

*పరకాల జూన్ 23( ప్రభాత వార్త)*

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వుంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి స్పష్టం చేశారన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అర్హులైన రైతులందరికీ ఎకరాలతో సంబంధం లేకుండా వారి ఖాతాల్లో ఎకరాకు రూ 6,000 చొప్పున జమ చేసేందుకు నిధులు కేటాయించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తూ యావత్ రైతాంగానికి తీపి కబురు అందించారన్నారు.ప్రజా పాలనలో వ్యవసాయ రంగాన్ని సుస్థిరం చేయాలని రైతులకు ఆర్థికంగా చేయూత అందించి వారిని అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకురావాలన్నదే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తూ రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం వానాకాలం పంట సాగు ప్రారంభానికి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. సకాలంలో పంట పెట్టుబడి సాయం అన్నదాతకు అందించడం ద్వారా విత్తనాలు, ఎరువులు వ్యవసాయపు అవసరాలను తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,టీ పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలిపారు.



## డ్రగ్స్ భూతాన్ని తరిమి కొట్టండి

*తిరుమలగిరి జూన్ 23 ప్రభాతవార్త.*

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా సోమవారం నాడు తిరుమలగిరి చౌరస్తా లో ప్రజలకు డ్రగ్స్ నివారణపై తిరుమలగిరి పోలీసు సిబ్బంది పోలీసు కళాబృందం తో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పిల్లలు యువత డ్రగ్స్ కు దూరంగా ఉండేలా చూడాలని ఎవరైనా ఇలాంటి వాటికి అలవాటు పడితే తక్షణం పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. మన గ్రామాలను డ్రగ్స్ గంజాయి రహిత గ్రామాలుగా మార్చుకోవాలని కోరారు.పాల్గొన్నారు.

# యువత బాధ్యతాయుతంగా సమాజంలో ముందుకు సాగాలి

తుల.రవి,జిల్లా సంక్షేమాధికారి.

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి విశేష స్పందన.

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని హితవు.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళలు, పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల ఆధ్వర్యంలో "మిషన్ పరివర్తన"లో భాగంగా సోమవారం చేపట్టిన "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్య క్రమంలోని ప్రత్యేక కార్యాచరణ ప్రకారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమాధికారి తుల.రవి మాట్లా డుతూ, కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న మిషన్ పరివర్తన పథకంలో భాగంగా ప్రతి సంవత్సరం "నషా ముక్త్ భారత్ అభియాన్" ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని అందులో భాగంగానే ఈ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "మనస్సును బాగు చేసుకుందాం, చెట్టును నాటుదాం, డ్రగ్స్ కి నో చెప్పుదాం" అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉన్నదని, యువత తమ జీవితంలో బాధ్యతాయుతమైన విధానంలో ముందుకు సాగాలని, ఉన్న ఊరికి, కన్నా వారికి గొప్ప పేరు తెచ్చేలా ఎదగాలని సూచించారు. యువత చెడు వ్యసనాలను లోనై ఆరోగ్యాన్ని నాశనం చేసుకోకుండా, చక్కని ఆరోగ్యకరమై ఆహారాన్ని తీసుకుంటూ ఆరోగ్య సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ భగవద్గీత మాట్లాడుతూ మత్తు,మాదక ద్రవ్యాల వినియోగం అనేది మనిషిని మనిషిలా ఉంచకుండా మృగంలా మారుస్తుందని అన్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఒక వ్యక్తి, ఒక కుటుంబం మాత్రమే కాకుండా యావత్ సమాజమే నాశనం అవుతుందని, యువత చెడు వ్యసనాలకు లోనయ్యి పెడదోవ పట్టకుండా క్రమ శిక్షణతో ఎదగాలి అని సూచించారు. ఈ కార్య క్రమంలో బాగంగా, ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలోని మైదానంలో మొక్కలు నాటడం జరిగింది. యువత క్రమశిక్షణతో కూడిన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని, దైనందిన జీవితంలో యోగా, ధ్యానాలను ఆచరించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అలాగే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ కి వ్యతిరేకంగా మత్తు, మాదక ద్రవ్యాలను వాడమని, వాటి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ఈ కార్య క్రమంలో పాల్గొన్న వారితోప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ కె.శిరీష,డిసిపిఒ. జె.ఓంకార్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, స్థానిక సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమాదేవి, సరస్వతి,ఎఫ్ ఆర్ ఓ గణేష్, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్, ఏ నరేష్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ డి. అనూష, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా,క్రమశిక్షణతో ఆరోగ్యకరమైన జీవన శైలి సాధ్యం

దివాకర్ టి.ఎస్,జిల్లా కలెక్టర్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో వైద్య ఆరోగ్య శాఖ, ఆయుష్ శాఖ, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖలు సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని గిరిజ భవన్ లో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవ కార్య క్రమాలు "నషా ముక్త్ భారత్ అభియాన్" వారోత్స వాల కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనిషి ఆధునికంగా ఎంత అభివృద్ధి చెందినా తను ఏంటి.. అన్నది తెలుసుకోలేకపోతున్నాడని, అసలు మనం అంటే ఏంటి, మనిషి మనిషిగా బ్రతకాలంటే పాటించవలసిన జీవన విధానం ఏంటి అనేది యోగా మనకు నేర్పుతుందన్నారు. ప్రేమ, సహనం, శాంతం, అహింస వంటి ఎన్నో గొప్ప గుణాలను యోగా మనకు నేర్పుతుందన్నారు. ధ్యానం చేయడం వలన మన ఆలోచనల మీద మనకు నియంత్రణ వచ్చి ప్రతీ వ్యక్తి అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరన్నారు. నేడు సమాజం ఎంత ఎత్తుకు ఎదుగుతున్నా కూడా, వివిధ రూపాల్లో మత్తు, మాదక ద్రవ్యాలు యువతను చెడు వ్యసనాలకు బానిసను చేస్తున్నాయని, కావున మత్తు,మాదక ద్రవ్యాల వినియోగం యువత ఎదుగుదలకు గొడ్డలి పెట్టన్నారు. సమాజం ఎంత నాగరికంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజ వినాశనం కూడా అంతే వేగంతో మన మధ్యలో మత్తు, మాదక ద్రవ్యాల రూపం లో పొంచి ఉందని అన్నారు. ఆధునికత మాటున యువత పెడదారులు పట్టడం కూడా సమాజాన్ని ఇబ్బందుల్లోకి నెట్టి వేస్తుందని అన్నారు. యువత సత్ప్రవర్తన తో ఉంటూ చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ ఎంచుకున్న లక్ష్యం వైపు ఎదగాలని, యోగ, ధ్యానం తోనే అది సాధ్యం అని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జీ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలని, మత్తు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మంచి జీవితాన్ని కోల్పోవాల్సి వస్తుందని, కావున చక్కటి ఆరోగ్యకమైన ఆహారం తీసుకుంటూ ఈ సమాజానికి బలమైన శక్తిగా యువత ఎదగాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి మాట్లాడుతూ ఇనుప కండరాలు - ఉక్కు నరాలు కలిగిన యువతే ఈ దేశానికి శక్తి అని స్వామి వివేకానంద అన్నారు. సాంకేతిక అభివృద్ధి లేని రోజుల్లో ఈ మత్తు మాదక ద్రవ్యాల వినియోగం అంతగా వ్యాప్తి చెందలేదని కానీ, సాంకేతికత అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో చెడు ఎంత దూరంలో ఉన్నా వెంటనే వ్యాప్తి చెందుతుందని అన్నారు. అనంతరం మహిళలు, పిల్లల, దివ్యాంగులు వయో వృద్ధుల సమాజం శాఖ ఆధ్వర్యంలో మత్తు, మాదక ద్రవ్యాల నిరోధానికి సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. వివరంగా "నషా ముక్త్ భారత్" కి సంబంధించి మాదకద్రవ్యాల నిర్మూలనకు అంతా కట్టుబడి ఉంటామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం డి ఎం అండ్ హెచ్ ఓ వేణుగోపాలరావు మాట్లాడుతూ "దేశంలో మత్తు, మాదక ద్రవ్యాల నిర్మూలన కొరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మిషన్ పరివర్తన కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యాలను వివరించారు". అనంతరం మిషన్ పరివర్తన సంబంధించిన ప్రతినిధులు డ్రగ్ అంటే ఏమిటి డ్రగ్స్ ఎన్ని రకాలు అని వివరించారు. సమాజం ప్రశాంతంగా ఉండాలంటే మత్తు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలించాలని లేనిచో ఈ సమాజ మనుగడ ప్రశ్నార్థకంగా మారతుందని అన్నారు. ఎవరైనా మత్తు, మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్లు లేదా మత్తు,మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే లేదా మైనర్ పిల్లలకు ఏమైనా హాని కలిగే ప్రమాదం ఉంటే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా 1098 కి అలాగే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కఠిన నిర్ణయాలు..

డాక్టర్ శబరీష్ .పి, ఐపిఎస్,జిల్లా ఎస్పీ.

విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో మత్తు పదార్థాల విక్రయాలను నిషేధం.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లాలోని విద్యాసంస్థలకు 100 గజాల పరిధిలో ఉన్న దుకాణాలు,వ్యాపార సముదాయాలలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే క్రమంలో ములుగు జిల్లాను కూడా డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే దిశగా, యువతను, ప్రజలను మమేకం చేస్తూ మత్తు మాదకద్రవ్యాల పై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉండేందుకు గాను విద్యాసంస్థలు ఉన్న ప్రదేశాలలో 100 గజాల పరిధిలో సిగరెట్, గుట్కా, తంబాకు వంటి పొగాకు ఉత్పత్తులు మధ్యం విక్రయించకూడదని తెలియజేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఇటువంటి కఠిన నిర్ణయాలు అమలుచేస్తున్నట్లు తెలియజేశారు. నిబంధనలు ఉల్లంఘించిన యెడల "సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తులు చట్టం2003, జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్2015" ప్రకారం కఠిన చర్యలు తీసుకోనబడునని, ఎవరైనా నిబంధనలు మీరినట్లయితే ఆ దుకాణాలు లేదా వ్యాపార సముదాయాల పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పి డాక్టర్ శబరిష్ ఐపిఎస్ హెచ్చరికలు జారీ చేశారు.

# ములుగు వార్త

## ప్రభుత్వ వైద్య కళాశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో అందుతున్న వసతులు,వచ్చే విద్యా సంవత్సరం కొరకు కావలసిన ఏర్పాట్లను సమీక్షించారు. ఇందులో భాగంగా ప్రహరీ గోడ,జిల్లా ఔషధా గిడ్డంగులను పరిశీలించారు. సి.సి రోడ్డు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఎన్.ఎం.సి నుండి ఎంబిబిఎస్ రెండవ సంవత్సరం కొరకు అనుమతి కోసం కావలసిన సదుపాయాల గురించి టిజిఎమ్ఐడిసి ఇంజనీర్ లతో చర్చించారు. ఇందులో వారితో పాటు ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. మోహన్ లాల్,డి సి హెచ్ ఎస్ డా. జగదీశ్వర్,టిజిఎమ్ఐడిసి ఈఈ కె.ప్రసాద్,టీజీఇడబ్ల్యు ఐడిసి ఇఇ నరేందర్ రెడ్డి, డిఇ రామకృష్ణ పాల్గొన్నారు.

## 10 నెలల వేతనాలకు నోచుకోని స్కావెంజర్లు

స్కావెంజర్ల వేతనాలకు మంజూరు ఇచ్చిన కలెక్టర్ అయినా చెల్లింపులో జాప్యం ఎందుకు ?

ములుగు, జూన్ 21, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించే చిరు ఉద్యోగులకు 10 నెలలుగా వేతనాలకు నోచుకోలేదు. వచ్చేదే చిన్న జీతం ఏ నెల కానెలా చెల్లించాల్సిన ప్రభుత్వం వారి వేతనం చెల్లించడంలో జాప్యం ఎందుకు జరిగిందని స్కావెంజర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు స్కావెంజర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ వేతనాలు విడుదల చేయాలంటూ మండల విద్యాశాఖ అధికారులకు ఇటీవల వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ, చెట్లకు నీళ్లు పోయడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి పనులు చేసేందుకుగాను ప్రభుత్వం స్కావెంజర్లను నియమించుకుంది. ఒక్కొక్క స్కావెంజర్కు నెలకు 6000 రూపాయల చొప్పున చెల్లిస్తామన్నారు. పది నెలల వేతనం గాను కేవలం ఒక్క నెల మాత్రమే స్కావెంజర్లకు వేతనం చెల్లించారు. ఇంకా తొమ్మిది నెలల వేతనం స్కావెంజర్లకు చెల్లించాల్సి ఉంది. ములుగు జిల్లాలో సుమారు 250 లకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతినెల జిల్లాలోని స్కావెంజర్లకు 15 లక్షల 66000 చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఈ సంవత్సరం స్కావెంజర్లను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నియమించుకోవద్దని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలు రావడంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న స్కావెంజర్లను కొంతమంది ప్రధానోపాధ్యాయులు తొలగించారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ములుగు సిఐ దారం సురేష్

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ములుగు సిఐ దారం సురేష్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు సిఐ మాట్లాడుతూ.. నిషేధిత మత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలకు యువత బానిసగా మారుతున్నారని, మత్తుపదార్థాల వల్ల మంచి జీవితాలను కోల్పోతామని అన్నారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల ఆవరణలో ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం టిజిఎన్ఎబి విడుదల చేసిన పోస్టర్స్ ని ఆవిష్కరణ చేసి మత్తుపదార్థాల వలన కలిగే పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చల్లా రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీసు సిబ్బందిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆదివాసి గిరిజనులకు లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు చేపట్టాలి

## గిరిజన మోర్చా ఆధ్వర్యంలో పిఓ కు వినతి పత్రం అందజేత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో సోమవారం ఐటిడిఏ లో జరిగిన ప్రజా దర్బార్ కార్య క్రమంలో బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, మరియు గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా ఐఏఎస్ కుఆదివాసి గిరిజనుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాభారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ ఐటిడిఏ లకు 80!! శాతం నిధులు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గిరిజనులకు గిరిజన సమస్యలపై అభివృద్ధి ధ్యేయంగా తోడ్పడడానికి రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్నారని,ఆ నిధులు గిరిజనులకు అందనంత దూరంలో ఉన్నాయి అని అన్నారు. వేలకోట్లకు పైగా బిజెపి ప్రభుత్వం ఐటీడీఏలకు నిధులు ఇస్తున్నాయని అన్నారు. కానీ ఆ యొక్క నిధులను ఐటిడిఏ అధికారులు గిరిజన ఆదివాసులకు అందించడంలో విఫలం అవుతున్నారన్నారు .కేంద్రం ఇచ్చే పథకాలను ఏజెన్సీ ప్రాంతాలలో అమలు చేయలేకపోతున్నారని అన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన , సుకన్య సమృద్ధి యోజన ,డొమశీల పత్రం , ముద్ర యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు ఇటువంటి 22 పథకాలకు పైగా గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం ,వాటిని అమలుపరచడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు.



ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ఆదివాసి గిరిజనులకు పెస గ్రామసభల ద్వారా పథకాలను వివరించి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఏపథకం ద్వారా గిరిజన ఆదివాసులకు లబ్ధి చేకూరుతుందో ఆ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఐటిడిఏ కార్యాలయం నుండి ప్రతి ఒక్క అధికారి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ లకు సంబంధించిన నిధులు ఆదివాసి గిరిజన గుడాలలో మాత్రమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. విద్య వైద్యం ప్రతి ఒక్క ఆదివాసి గిరిజనులకు అందే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీఅధ్యక్షుడు వినుకోలు చక్రవర్తి ,గిరిజన మోర్చా జిల్లా నాయకులు మైపతి సంతోష్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో (2025-26) విద్యా ప్రవేశాలు..

*ఏటూరునాగారం రూరల్,జూన్ 23, ప్రభాతవార్త :*



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, ఇంటర్మీడియట్ లేదా తస్సమాన అర్హతలు (ఓపెన్ ఇంటర్, రెండేళ్ల ఐటిఐ, పాలిటెక్నిక్ డిప్లమా) గల వారు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేయడానికి అర్హులని తెలిపారు. ఏటూరునాగారం పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిగ్రీలో బిఏ, బీకాం, బిఎస్సి, మొదలైన కోర్సుల్లో అడ్మిషన్లు ఉన్నాయని విద్యార్థులు వారికి నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆగస్టు 13 లోగా ఆన్లైన్లో అప్లై చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లను 9491317887, 8500178217, 7093084347 సంప్రదించాలని తెలిపారు.

# పేదలకు నీడకోసమే ఇందిరమ్మ ఇండ్లు

*తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 23:*



ఏజెన్సీగ్రామాలలోని నిరుపేదలకు నీడకల్పించుట కోసమె కాంగ్రేస్ ప్రభుత్వం లక్షంగా పెట్టుకుంది. మండలంలోని కాటాపురంలో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాలకు భూమిపూజచేశారు. మండలకాంగ్రేస్ యూత్ ప్రసిడెంట్ కోడిసతీష్ కుమార్ ఈసందర్భంగా మాట్లాడారు .కాటాపురంలో నిరుపేదలకు ఇందిరమ్మ పథకంలో ఇండ్లునిర్మించి ఆదుకోవాలనే లక్షంగా మంత్రిసీతక్క కృషితో పెదలకు ఇండ్లను నిర్మిస్తున్నారన్నారు. పేదవాళ్లకూడ సీతక్క కృషిని యాదిలో పెట్టుకుని కాంగ్రేస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు, అభివృద్ధిని ఆకాంసస్తూ పనులుచేస్తున్నారని తెలిపారు. కాంగ్రేసు పార్టీనాయకులు, కార్తలను అదిస్టానం కంటికిరెప్పవలె కాపాడుకుంటుంది. అందరుకూడ ప్రజల సమస్యలను పరిస్కరించి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. వర్షాలు కురుస్తున్నందున, పనులు వేగవంతం చేస్తుబాగుంటుందన్నారు ఇండ్లునిర్మించు కుంటున్న లబ్దిదారులు కూడ సీతక్క కృషితొనె పనులు సాగుతున్న విషయం గుర్తించుకోవాలన్నారు. కాటాపురంతో పాటుమండల వ్యాప్తంగా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం ముమ్మరంగా పనులుచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్నిమండలాల్లో కంటె తాడ్వాయి మండలానికే అభివృద్ధి పనులు ఇవ్వాలనే లక్షంతో సీతక్క అభివృద్ధి చేసెందుకు కృతనిశ్చయంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేస్తున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు మద్దూరిరాములు, కాంగ్రేసునాయకుడు సాజిత్ ఖాన్, పల్నాటిసతీష్, డబ్బాలక్ష్మయ్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

# డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలి

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*




డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలని,పసర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం పసర సి. ఐ. గద్ద రవీందర్, ఎస్.ఐ. కమలాకర్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించి, పాఠశాలలో నందు యాంటీ నార్కోటిక్స్ వారోత్సవాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో యాంటి డ్రగ్స్ పోస్టర్లు రిలీజ్ చేసిన సీఐ గద్ద.రవీందర్, ఎస్సైఏ కమలాకర్.మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత,విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని, పసర జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులు తో కలిసి మాదక ద్రవ్యాలు, మీ జీవితాన్ని నాశనం చేస్తాయని, డ్రగ్స్ కు నో చెప్పండి అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712670086 కి, 1906 లేదా, డయల్ 100 కాల్ చేసి పసర పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థులు పోలీస్ శాఖ పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల లో మొక్కలు నాటిన పోలీసులు

*ప్రభాతవార్త ఏటూరునాగారం :*

ప్రపంచ మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవా ల లో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశానుసారం, ఏటూరునాగారంఏఎస్పీ శివం ఉపాధ్యాయ సూచనల అనుసరించి ఏటూరునాగారం పోలీస్ శాఖవారి ఆధ్వర్యంలో 20వ తేది నుండి 26వ తేదీ వరకు ప్రతి రోజు ఒక్కొక కార్యక్రమం చేపడుతున్న సందర్భంగా సోమవారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్,ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలోడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ .శ్రీవాణి మరియు విద్యార్థినిలు,, ప్లాంటేషన్ డ్రైవ్లో బాగంగా మొక్కలు



నాటారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్య వ్యతిరేక చట్టంపై అవగాహన కల్పిస్తూ యువత చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని సూచించారు. అలాగే చదువులపై ఏకాగ్రత చూపిస్తూ ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని సూచించారు.

# మండల విద్యుత్ శాఖ అధికారుల నూతన చరవాణి నెంబర్లు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల పరిధిలోని విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారుల పాత నెంబర్ల స్థానంలో కొత్త ఫోన్ నెంబర్లను కేటాయించారు. మండలంలోని ప్రజలకు ఏవైనా అవసరం ఉంటే ఈ చరవాణి నెంబర్ల ద్వారా సమాచారం తెలియజేయాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. వెంకటాపూర్, లక్ష్మీపూర్, ఎల్లారెడ్డిపల్లి, జవహర్ నగర్, లింగాపూర్, నర్సాపూర్, పాపయ్యపల్లి, సింగరకుంటపల్లి, ఇంచెంచెర్వుపల్లి, కేశవపూర్, చాతరాజుపల్లి, తిమ్మాపూర్, రాజేశ్వరరావుపల్లి లైన్ ఇన్స్పెక్టర్ 9493545922, లైన్మెన్ 8712486836 మరియు రామంజాపూర్, పాలంపేట, వెళ్తుల్లపల్లి, నారాయణగిరిపల్లి, గుంటూరుపల్లి, నల్లగుంట, తిమ్మాపూర్, లక్ష్మీదేవిపేట, అడవి రంగాపూర్, రామారావుపల్లి, బూరుగుపేట, పట్వారిపల్లి, రామకృష్ణాపూర్, ఆనందపూర్, పోర్కలపల్లి, మల్లయ్యపల్లి, నర్సింగాపూర్, వెంకటేశ్వరపల్లి, ఆకులవారిపల్లి, అందుగుల మీది గ్రామాల లైన్ ఇన్స్పెక్టర్ 8712486818 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# డ్రగ్స్ కి యువత దూరంగా ఉండాలి,

## డ్రగ్స్ ను సమూలంగా నిర్మూలించాలి. ఎస్ ఐ. సురేష్.



**మంగపేట జూన్ 23, ప్రభాతవార్త,** యువకులు మత్తు పదార్థాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్ను చేతులారా నాశనం చేసుకుని తల్లి తండ్రులకు చెడ్డపేరు తెస్తున్నారని యువత వాటికి దూరంగా ఉండాలని ఎస్ ఐ సురేష్ పిలుపునిచ్చారు. యువకులు, విద్యార్థులు, ప్రజలు మటు పదార్థాలకు, యాంటీ డ్రగ్ ఎవర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా సోమవారం మంగపేట మండలకేంద్రం లోని జూనియర్ కాలేజ్ లో పోలీసులు , విద్యార్థులు, లెక్చరర్ లు కలిసి మొక్కలు నాటి, విద్యార్థులకి డ్రగ్స్ వలన నష్టాలని వివరించి, అదేవిదంగా పోక్సో యాక్ట్ కేసుల గురించి కూడా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో మంగపేట పోలీస్ వారు ఎస్ ఐ, ఎం సురేష్ పీ.ఎస్ఐ ఎల్. శ్రీకాంత్, పోలీసు సిబ్బంది , జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్, విజేందర్ ,సిబ్బంది, విదర్దులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

**మంగపేట జూన్ 23, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక వైద్య ,ఆరోగ్య కేంద్రం పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించి నట్టు వైద్యురాలు యమున తెలిపారు. గ్రామంలోని ప్రజలకు జ్వరం ఉన్నవారికి రక్త నమోనాలను సేకరించి పరీక్షలను చేయడం జరిగింది అదేవిధంగా ఉచితంగా మందులను పంపిణీ చేసారు.. అలాగే గ్రామ ప్రజలందరికీ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి పరిసరాల మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి ఇంటి చుట్టూ చెత్త గాని, అలాగే నీటిని నిల్వ ఉంచకుండా చూడాలని , కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించడం జరిగిందని, 46మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 12మందికి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించారు. మలేరియా , డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు. అలాంటి లక్షణాలు ఎవరికి లేవని యమున తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సీతమ్మ, ఆశలు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు వ్యసనంగా మారి భవిష్యత్ నాశనం అవుతుంది

*బచ్చన్నపేట, జూన్ 23 (ప్రభాతవార్త) :* మత్తు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని సిఐ అబ్బయ్య అన్నారు. సోమవారం ఎస్ఐ హమీద్ ఆధ్వర్యంలో ఆదర్శపాఠశాలలో డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం సిఐ అబ్బయ్య నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సిఐ అబ్బయ్య, ఎస్ఐ హమీద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంవల్ల వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు.



ముఖ్యంగా యువత సరదాగా తీసుకునే మత్తు వ్యసనంగా మారుతుందని, తమ భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసు వారికి అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. తదనంతరం డ్రగ్స్ రహిత సమాజం కోసంపాటు పడేందుకు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ భారతిదేవి, పోలీసు సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ టాపర్స్‌కి ప్రతిభ అవార్డుల ప్రోత్సాహం

*బచ్చన్నపేట, జూన్ 23 (ప్రభాతవార్త) :* మండలంలో 2025 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు హర్షవర్ధన్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పడమటికేశ్వపూర్, సుప్రియ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొన్నెలకు పదివేల రూపాయలు నగదు పారితోషకంగా ఆయా పాఠశాలలకు పదివేల రూపాయలు మొత్తం 40వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ డాక్టర్. సి.కల్నల్ నరేందర్ రెడ్డి సహకారంతో అందించారు. ఈసందర్భంగా విద్యార్థులను హైదరాబాద్‌లోని దర్శనీయ ప్రదేశాలనుకూడా తీసికెళ్లి విజ్ఞాన



విహారయాత్రను వీక్షింపచేశారు. అనంతరం మాట్లాడుతూ ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి జిల్లా విద్యాశాఖలో చేస్తున్నటువంటి సేవలు కొనియాడారు. ఇలాంటి దాతలు ముందుకు వచ్చినప్పుడే ప్రభుత్వ పాఠశాలలో బాగుపడతాయని తెలిపారు. మండలంలోని మిగిలిన 10 ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్థుల టాపర్స్‌కి ప్రతిభ అవార్డ్స్ అందించారు. విశిష్ట అతిథి కల్నల్ డా.సి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి విద్యాసంవత్సరం కొనసాగిస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవ చేయడం చాలాసంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విజయ, బాలకిషన్‌రావు, సుధాకర్, ఇంద్రసేనరెడ్డి, మధుకర్‌రెడ్డి, సబ్జెక్ట నిపుణులు విష్ణు, లక్ష్మీపావని, యాదగిరి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్రీడా సంబరాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



*జనగామ టౌన్, జూన్ 23 (ప్రభాతవార్త) :* సోషల్ వాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ క్రీడా సంబరాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆవిష్కరించారు. ఈ వాలీబాల్ క్రీడలో గెలుపొందిన వారు మొదటి బహుమతిగా లక్షరూపాయలు పొందవచ్చునని ప్రకటించిన ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంట్రీ ఫీజుగా 500రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. యువత చెడుమార్గాన్ని విడనాడి సన్మార్గంలో పయనించేందుకు సమాజంలో రాణించేందుకు క్రీడలను ఎక్కువగా ఉపయోగించుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను సమాజం నుంచి పారద్రోలేందుకు క్రీడలను ఉపయోగించుకోవాలన్నారు. యువత భవిష్యత్తును కాపాడుకోవాలని అన్నారు.

## వానలు కురవాలని బొడ్రాయికి జలాభిషేకం



*తరిగొప్పుల, జూన్ 23 (ప్రభాతవార్త) :* వర్షాకాలం ప్రారంభమై కార్తులు కూడా ముగుస్తున్నా ఇంకా వానలు కురవక పోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని, విత్తనాలు వేసిన రైతులు వానలకోసం ఎదురు చూస్తున్నారు. వర్షాలు బాగాకురవాలని పిల్లలు, పెద్దలు మండల వ్యాప్తంగా కప్పతల్లి ఆటలు ఆడుతున్నారు. ఈసందర్భంగా అంకుషపురం గ్రామంలో గ్రామపెద్దల సమక్షంలో మహిళలు సోమవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బొడ్రాయి శితలా భవాని అమ్మవారికి జలాభిషేకం చేసి కొబ్బరి కాయలు కొట్టి ఇకనైనా కరుణించి వర్షాలు కురుపించు తల్లీ అని మొక్కులు మొక్కుకున్నారు. కార్యక్రమంలో చిన్నముత్తి యాదయ్య, బైకాని బాలరాజ్ యాదవ్, కత్తుల సాయిరెడ్డి, తోట మల్లయ్య, కత్తుల శ్రీపాల్,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక వ్యాపారుల బైండోవర్



*బచ్చన్నపేట, జూన్ 23 (ప్రభాతవార్త) :* ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక వ్యాపాలను తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో 11మంది అక్రమ ఇసుక వ్యాపారులను తహసిల్దార్ ఎదుట బైండోవర్ హాజరు పరిచినట్లు, ముందుముందు ఎలాంటి అక్రమ ఇసుక వ్యాపారం నిర్వహించినా వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జంగిటి విద్యానాథ్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూన్ 23 (ప్రభాతవార్త) :*



కొన్నె గ్రామానికి చెందిన పసుల తిరుపతి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్ అంత్యక్రియల గాను రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుత్తి సిద్ధరాములు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గణేష్ గౌడ్, పిట్టల ఇస్తారీ, గున్నాల సందీప్, యాట మహేష్, కనకయ్య, యాట బిక్షపతి, పసుల రాములు, కొంక కనకరాజు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

*తరిగొప్పుల, జూన్ 23 (ప్రభాతవార్త) :* భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి సోమవారం నివాళులు అర్పించారు. ముఖర్జీ మొదటి తరం దేశభక్తుడు అతను భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వతంత్ర అనంతరం నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల సరఫరా మంత్రిగా పనిచేశారని, దేశ ఐక్యత కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, పబ్బోజు రాంబ్రహ్మాచారి, కొన్ని రాజు, అంకం నాగభూషణం, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కుర్చీల బహుకరణ

*నర్మెట, జూన్ 23 (ప్రభాతవార్త):* నర్మెట మండలకేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.రాంబాబు తనిఖీ నిమిత్తమై గత కొద్దిరోజుల క్రితం నర్మెట శాఖ గ్రంథాలయానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రీడింగ్ చైర్స్ ఆవశ్యకతను పలువురు పాఠకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా స్పందించిన ఆయన సొంత ఖర్చులతో ఐదు కుర్చీలను కొనుగోలు చేసి గ్రంథాలయానికి సోమవారం పంపించినట్లు శాఖ నిర్వాహకుడు బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎలగొండ సునీత, బైరోజు శ్యామల, ఉప్పు గల ఉపేందర్, జంగిటి అశ్విని, జంగిటి ప్రణవి ధన్యవాదాలు తెలిపారు.

## శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

*నర్మెట, జూన్ 23 (ప్రభాతవార్త):* డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో బిజెపి దాని అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు మాట్లాడుతూ సాంస్కృతిక ఆర్థిక జాతీయవాదమే పునాదిగా సనాతన ధర్మమే రక్షణ ధ్యేయంగా భారతీయ జన సంఘం స్థాపించిన మార్గదర్శి ఏ దేశమే ఏక్ విధానం ఏ ప్రధాని ఏక్ నిషాన్ మాత్రమే ఉండాలని తెలిపి దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన ధైర్యశాలి త్యాగశీలి ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ధరావత్ నరేష్, బొల్లం అవినాష్, బైక్ కానీ రంజిత్, గంగం గాల్‌రెడ్డి, శివ, వెంకటేష్, శేఖర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు శివకుమార్ ఆర్థికసాయం

*బచ్చన్నపేట, జూన్ 23 (ప్రభాతవార్త):* బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామానికి చెందిన పసుల తిరుపతి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియల గాను రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. అతి చిన్న వయసులో చనిపోవడం బాధాకరంగా ఉందన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు. కాగా, ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న నేనున్నానంటూ ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న శివకుమార్ గౌడ్ ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో నాగపురి బిక్షపతి, పిట్టల ఇస్తారి, తేలు శ్రీనివాస్, యాట రమేష్, కూరమ్ బాలయ్య, కురామ వెంకటేశం, చిలక నర్సయ్య, సొప్పరి సిద్దులు ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తులకు ఘనంగా పూజలు..



*నర్మెట, జూన్ 23 (ప్రభాతవార్త) :* నర్మెట మండలకేంద్రంలోని అతిపురాతన హనుమాన్ దేవాలయంలో సోమవారం వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ మొదలు రామచతుష్టయనం, శివపంచాయతనం, వీరాంజనేయ స్వామికి అభిషేకం, నవగ్రహ దేవతలకు అభిషేకాలు, హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దేశపతి లలితామతి శర్మ, గౌరిభట్ల నాగరాజు శర్మ, పార్నంది సీతారామ శర్మ, ప్రయాగం నాగభూషణ శర్మ, పోకల నాగేంద్ర శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జంగిటి అంజయ్య లలిత జోగిపర్తి ఉపేందర్ కవిత, బిజ్జా సత్యనారాయణ సంధ్య, మహేశ్వరం మురళి అనిత దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గోపి గుప్తా, మహేశ్వరం శ్రీనివాస్, గోవర్ధన్, బొడ్డు సుధాకర్, లక్ష్మయ్య, కాశిట్టి ఐలయ్య, బండి లక్ష్మీనారాయణలతోపాటు 200మంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు.

# నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**కే యూ సి దేశాయి పేట ఫిల్టర్ బెడ్ లలో ఆకస్మిక తనిఖీ.**

**రీసైక్లింగ్ హబ్ పనితీరు ను పరిశీలించిన కమిషనర్**

*.. వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం నగర పరిధిలోని కాకతీయ యూనివర్సిటీ (కే యు సి) ఫిల్టర్ బెడ్ తో పాటు దేశాయిపేట ప్రాంతంలో గల ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్ ను కమిషనర్ క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ లో నీటి లభ్యత, నీటి నాణ్యత నిర్ధారణ పరీక్షల తీరు తదితర అంశాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కోర్ సిటీ తో పాటు విలీన గ్రామాలకు నీరు సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కమిషనర్ సూచనలు చేస్తూ నీటి సరఫరా లో ఏమైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా లో ఆటంకం లేకుండా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. కే యూ సి ఫిల్టర్ బెడ్ సందర్శన క్రమంలో ఇట్టి ఆవరణ లో గల రీసైక్లింగ్ హబ్ (సెంట్రల్ హబ్) ను కమిషనర్ సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేస్తూ నగర వ్యాప్తంగా ఉన్న 21 డి ఆర్ సి సి ల నుండి పొడి చెత్త యందు గల వివిధ రకాల ప్లాస్టిక్ ఉత్పత్తులను వేరు చేసి ఎప్పటికపుడు ప్లాస్టిక్ వ్యర్థాలను కంపెనీ లకు పంపిస్తూ సెంట్రల్ హబ్ ను మరింత బలోపేతం చేయాలని, అదనంగా మరో రెండు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఎప్పటికప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలను ప్యాకింగ్ చేసి కంపెనీలకు ఎగుమతి చేయాలని అన్నారు. ఐఈసి కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ 18 రకాల వివిధ ప్లాస్టిక్ ఉత్పత్తులను ఒక దారం కు కట్టి ప్రదర్శిస్తూ అన్ని పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించిన కమిషనర్



ఇన్ వార్డు ఔట్ వార్డుకు సంబంధించిన రికార్డ్స్ తో పాటు వేవింగ్ మిషన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ డా. రాజారెడ్డి ఈ ఈలు శ్రీనివాస్, రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ లు హరికుమార్, సరిత, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు భాషా నాయక్, అనిల్ వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసంఘ వ్యవస్థాపక అధ్యక్షుని వర్ధంతి

*భీమదేవరపల్లి జూన్ 23 ప్రభాతవార్త:*

భారతీయ జనసం వ్యవస్థాక అధ్యక్షుడైన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి కార్యకర్తలు బలిదాన్ దివాస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీ రాము శ్రీనివాస్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనసం వ్యవస్థకు అధ్యక్షులు అయిన శ్యాం ప్రసాద్ 33 సంవత్సరాల వయసులోనే కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సర్గా బాధ్యతలు చేపట్టి 1944లో హిందూ మహాసభ అధ్యక్షుడై 1951 లో భారతీయ జనసంఘ పార్టీని ఏర్పాటు చేసి అధ్యక్షుడై జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంత పోరాటం చేసి 1953లో



అనుమానాస్పద పరిస్థితుల్లో జైల్లో మరణించి స్ఫూర్తిగా నిలిచాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పృథ్వీరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య ఊస కోయిల కిషన్ దొంగల వేణు పోడేటి బిక్షపతి రాణా ప్రతాప్ బొజ్జపురి పృద్వి రాజ్ మల్లారెడ్డి బండారి కరుణాకర్ బోడ రమేష్ రవి చందు తదితరులు హాజరయ్యారు

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై శ్రద్ధ వహించండి

*.వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ హితవు పలికారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన వినతులను , క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆయా విభాగాల అధికారులు పెండింగ్లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, దరఖాస్తులు రిపీట్ కాకూడదని అన్నారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో కొనసాగుతున్న చేపట్టే అభివృద్ధి పనులను నాణ్యతతో జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షి ంచాలన్నారు.మాస్టర్ ప్లాన్ ప్రకారం నిబంధనల మేరకు అంతర్గత రోడ్లు నిర్మించాలని, రోడ్డు నిర్మాణానికి ముందు తప్పకుండా మురుగు కాలువలు నిర్మించాలని సూచించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉద్యానవనాల్లో పచ్చదనం, లైటింగ్, ఆట వస్తువుల నిర్వహణ సక్రమంగా జరగాలని, అవసరం మేరకు మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా...... 1.ఇంజనీరింగ్....412.హెల్త్ !! సానిటేషన్.....123.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...094.టౌన్ ప్లానింగ్...685.మంచినీటి సరఫరా.......03 మొత్తం = 133 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి రాజేశ్వర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ టి ఓ రామకృష్ణ,ఈఈలు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులను కలిసిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

*భీమదేవరపల్లి జూన్ 23 ప్రభాతవార్త:*



వ్యవసాయ బ్యాంకు రైతులను మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి కలిశారు. సోమవారం రోజున భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బ్యాంక్ లో ఇటీవల జరిగిన డైరెక్టర్ల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనందున తాజా మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి రత్నగిరి, కొప్పురు, గ్రామల సభ్యులను కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 60 సంవత్సరంగా రైతులకు విత్తన, ఎరువుల , పెస్టిసైడ పంపిణీ, వ్యవసాయ సంబంధిత పరికరాల పంపిణీ, అత్యవసర పరిస్థితుల్లో వైద్య సంబంధిత రుణాలు, సభ్యుల పిల్లలకు విద్యా సంబంధిత స్కాలర్షిప్ల అందిస్తూ బ్యాంకును కాపాడుకునే బాధ్యత మనందరినీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సభ్యులు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

## రిపోర్టర్ ప్రమాదవశాత్తు మృతి

*భీమదేవరపల్లి జూన్ 23 ప్రభాతవార్త:*

గట్ల నర్సింగాపూర్ రోడ్డు కల్వర్టు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి రిపోర్టర్ మృతి చెందాడు. ముల్కనూర్ స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఎలుకతుర్తి మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన చిర్ర సుదర్శన్ (60) ఈనెల 22న హుస్నాబాద్ లోని బంధువుల కార్యక్రమానికి వెళ్లి స్వగ్రామానికి మృతుడి గిళీ03నిష్ట్ర058 నంబర్ గల ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా గట్ల నర్సింగాపూర్ కల్వర్ వద్ద 3శ్రీ1 నంబర్ గల కాలువలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి అదుపుతప్పి కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడి కుమ్మరుడైన విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## పేకాట రాయిళ్లు పట్టివేత

*భీమదేవరపల్లి జూన్ 23 ప్రభాతవార్త:*



పేకాటరాయిలను స్థానిక ఎస్సై సాయి బాబు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల ప్రకారం మల్లారం గ్రామ శివారులో ఉన్న చెట్ల పొదల్లో పేకాట ఆట ఆడుతున్న వ్యక్తులను పట్టుకుని 5250 రూపాయలతో రెండు సెల్ ఫోన్లను సీజ్ చేశారు. గూడెలు తిరుమల్ రెడ్డి, కలపర్తి రవీందర్, చిర్ర హనుమారెడ్డి, గోపగాని సదానందం, భగవాన్ రెడ్డి మల్లారం గ్రామానికి చెందిన వీరిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వర్ధంతి

*పభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో బిజెపి పార్టీ అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు నాయకులు అనంతరం మొక్కలను నాటారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీవర్ధన్. పెరుగు మధు.కొమ్మిడి విజేందర్ రెడ్డి. పుట్ట కనుకయ్య. కోడం రమేష్. వీరమళ్ళ కృష్ణారెడ్డి..చదిరామ్ రాకేష్. పోలు శివసేన... తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలి

**- ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణి సమస్యలను ఆయా సంబంధిత శాఖ అధికారులు సత్వరమే పరిష్కరించాలని, అదేవిధంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ)లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద నుండి వారి సమస్యల దరఖాస్తులను స్వీకరించి ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో ప్రజలనుంచి 74విజ్ఞప్తులు వచ్చియని తెలిపారు. ప్రజావాణి అనంతరం వివిధఅంశాలపై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రగతి సాధించాలని అన్నారు. భూ భారతి క్రింద స్వీకరించిన దరఖాస్తులను 100పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు రైతు భరోసా నిధులు జమ అయ్యాయని.. ఫెర్టిలైజర్స్ కోసం రైతులు షాపులకు వస్తున్నందున నకిలీ విత్తనాల అమ్మకం జరగకుండా అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులపై గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా త్రాగునీటి పైన దృష్టి పెట్టాలని, ఇండ్లలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మున్సిపాలిటీలో సంబంధిత అధికారులు శానిటేషన్ నిర్వహణను పక్కాగా చేపట్టాలన్నారు. ఈ గ్రీవెన్స్‌డే లో డిప్యూటీ కలెక్టర్‌లు సుహాసిని, హనుమంత్ నాయక్, జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, డి.ఆర్.డి.ఓ. వసంత, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలోనే దొంగతనం కేసుఛేదించిన జనగామ పోలీసులు

**- ఐదుగురు నిందితుల అరెస్ట్**

**- 85గ్రాముల బంగారు ఆభరణాలు, లక్ష నగదు స్వాధీనం**

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గంటల వ్యవధిలోనే ఓ దొంగతనం కేసును జనగామ పోలీసులు ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా సోమవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ పండరి చేతన్ నితిన్‌తో కలిసి డీసీపీ రాజమహేంద్రనాయక్ అరెస్ట్‌చేయబడిన నిందితులు జనగామ పట్టణానికి చెందిన సామాను శివ(29), బాణాపురంలో నివాసం ఉండే ప్యారాల సంపత్ (36), గణేష్‌వాడకు చెందిన ఒగ్గు మహేష్ (23), వీవర్స్ కాలనీ (ప్రస్తుతం హైదరాబాద్‌లోని మాదాపురం)కు చెందిన మాదాసు శివ (30), మల్లాపూర్‌కుచెందిన కోమటి రాజాశేఖర్ (30) నిందితుల అరెస్టును చూపారు. వీరినుంచి 85గ్రాముల విలువైన బంగారు నగలు, లక్షరూపాయల నగదు, నాలుగుతులాల చైనుకుచెందిన మణప్పురం గోల్డ్‌లోన్ స్లిప్‌ను



స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ నిందితులు ఐదుగురు వేర్వేరు గ్రామాలకు చెందిన వారు సామాను శివ అనే పాత నేరస్తుడితో స్నేహంచేసి మిగతా నలుగురుకూడా శివలాగ దొంగతనం చేయాలనే ఉద్దేశంతో ఈనెల 19వ తేదీ రాత్రి జనగామ మండలం వెంకిర్యాల తూకుంబాయ్‌లో తాళం వేసిన ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బీరువాను పగులగొట్టి అందులోని బంగారు వస్తువులను దొంగిలించినట్లు తెలిపారు. ఈవిషయమై జనగామ పోలీసులకు బాదితులు వాకిటి రామకృష్ణరెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ పండరి చేతన్ నితిన్ ఐపీఎస్, సీఐ పి.దామోదర్‌రెడ్డి పర్యవేక్షణలో సోమవారం ఎస్ఐ సిహెచ్.చెన్నకేశవులు తన సిబ్బందితో యశ్వంతాపూర్‌లో పెట్రోలింగ్ చేస్తుండగా నిందితులు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో



ఎస్ఐ చెన్నకేశవులు తన సిబ్బందితో వారిని పట్టుకుని విచారించగా చేసిన నేరం ఒప్పుకున్న తెలియడంతో నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. మోసాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ సిహెచ్.చెన్నకేశవులు, కానిస్టేబుళ్లు కె.జితేందర్, బి.కరుణాకర్, ఎన్.సాగర్, జి.మహేందర్, ఎండి.సాల్మాన్ (ఏఏఓ)లను వరంగల్ సీపీ అభినందించినట్లు తెలిపారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ఎవరైనా ఊరికి వెళ్లుతున్నప్పుడు ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులు ఇంట్లో పెట్టి వెళ్లకూడదని, ఊరికి వెళ్లితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర సమయంలో వంద డయల్‌కు కాల్‌చేయాలని సూచించారు.

# ప్రత్యేక యాత్ర ప్రదేశాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

*జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నుండి విహారయాత్ర ప్యాకేజీ చేపట్టగా రూపొందించిన ప్రత్యేకయాత్ర పోస్టర్ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ ప్రత్యేకయాత్ర ప్రదేశాలు చూడాలనుకునే వారికి ఐదు రూట్‌లలో ప్రయాణించేందుకు ప్రత్యేక విహార యాత్రల కొరకు (టూరు) ప్యాకేజీ అవకాశం కల్పించిందని తెలిపారు. రూట్-1 ద్వారా ఎక్స్‌ప్రెస్ బస్సులో ఒక్కరోజులోనే శ్రీరంగాపురం, బీచుపల్లి, జోగులాంబ యాత్రస్థలాలు సందర్శించవచ్చునని, పెద్దలకు రూ.1100/, పిల్లలకు రూ.600/గా చార్జి నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే రూట్-2 ద్వారా డీలక్స్ బస్సులో రెండురోజుల ప్రయాణానికి గాను పర్ణశాల, భద్రాచలం, కిన్నెరసానిడ్యాం,



మల్లూరు, బొగతజలపాతం, మేడారం సమ్మక్క సారాలమ్మ, రామప్ప, లక్నవరం వంటి వాటికి పెద్దలకు రూ.1300 పిల్లలకు రూ.700 ధర నిర్ణయించారు. రూట్-3 ఒక్కరోజులో ఎక్స్‌ప్రెస్‌బస్సులో మల్లూరు, మేడారం, రామప్ప, గట్టమ్మ, భద్రకాళి టెంపుల్ ఉంటాయని పెద్దలకు రూ.700, పిల్లలకు రూ.400చార్జి ఉంటుందన్నారు. రూట్-4 డీలక్స్ బస్సులో రెండురోజుల ప్రయాణం ఉండగా మైసిగండి, దిండి, శ్రీశైలం యాత్రలకు పెద్దలకు రూ.1300 పిల్లలకు రూ.700చార్జి నిర్ణయించినట్లు తెలిపారు. రూట్-5 డీలక్స్ బస్సులో రెండు రోజుల ప్రయాణంతో విజయవాడ, అమరావతి, భీమవరం, ద్వారకాతిరుమల సందర్శించవచ్చునని పెద్దలకు రూ.1700 పిల్లలకు రూ.900 చార్జి ఉంటుందన్నారు. ప్రత్యేక యాత్ర ప్రదేశాలను చూడాలనుకునేవారు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ ఫోన్ నెంబర్లు 7382852923, 7382852818, 9948164847, 7981951562 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎండి.హుస్సేన్, ఎస్ఎంఎం.సమ్మయ్య సూపరింటెండెంట్ వై. యాద మణిరావు, ఏడీసీ ఎం.ఉప్పలయ్య పాల్గొన్నారు.

## జనగామ వార్త

### డయేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*జనగామ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త :*

కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో డయేరియా క్యాంపెయిన్ 2025ను సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూఈనెల 16వ తేదీ నుండి జులై 31వ తేదీ వరకు చేపడుతున్న డయేరియా ప్రచారం విస్తృతంగా చేపట్టాలని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో, సబ్ సెంటర్లలో, పిహెచ్సిలలో, జిల్లా స్థాయిలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో 48వేల బాలలు ఉన్నట్లు నివేదిక ఉందన్నారు. ఇంటింటికి సమాచారం వెళ్లాలని ప్రతీ10 ఇండ్లకు ఆశ, ఏఎన్ఎంలతో కలిసి ఒక బృందం వెళ్లాలని, ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ఓఆర్ఎస్ త్రాగించాలని, జింక్ టాబ్లెట్లు వాడాలని తెలిపారు. నిర్లక్ష్యం తగదని తల్లిదండ్రులకు సూచించాలన్నారు. ప్రతి ఇంట్లో ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ ఉండే విధంగా పిల్లల తల్లిదండ్రులకు తెలియ చేయాలన్నారు..

### ప్రభుత్వ భూమీలో అక్రమనిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



*రఘునాథపల్లి, జూన్ 23 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన ఠాకూర్ విజయ్‌సింగ్, ఠాకూర్ గణేష్‌సింగ్ తండ్రి కొడుకులు ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని రఘునాథపల్లి మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 273లో సుమారు 605గజాలు భూమిని దర్జాగా కబ్జాచేసి గృహనిర్మాణం చేస్తుండగా గ్రామపంచాయతీ అనుమతిని తిరస్కరించింది. తదుపరి వారు డిటిసిపి అనుమతికి పొగ డిటిసిపి వారు కూడా అనుమతిని తిరస్కరించారు. అయినా నిర్మాణం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడుతూ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

### అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించాలి

*బచ్చన్నపేట, జూన్ 23 ప్రభాతవార్త :*

అక్రమ ఇంటి నిర్మాణాన్ని తొలగించగలరని పాత హరిజన కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా సోమవారం బచ్చన్నపేట గ్రామానికి చెందిన గందమల్ల వారి అందరికి సంబంధించిన ఖాళీ స్థలాన్ని మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారి ఒక్కరే గ్రామపంచాయతీలో అనుమతి లేకుండా అక్రమంగా ఇల్లు కట్టుకోవడం జరుగుతుందని, అతనిపై చర్యలు తీసుకొని వెంటనే కట్టిన ఇల్లును తొలగించగలరని కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా డిపివోలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల కుటుంబ సభ్యులు మల్లేశం, పూర్ణచందర్, భాస్కర్, కిష్టయ్య, నరేందర్, మహేష్, రాజు, కిష్టయ్య, అండాలు, ఎల్లమ్మ, కనుకమ్మ, ఎల్లమ్మ, జగదాంబ, కమలమ్మ, బాలమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, జూన్ 23, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేశారు. ముందుగా రక్తపూత, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు, పారితోషికం ప్రభుత్వం అందిస్తుందన్నారు. గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకునేలా సిబ్బంది సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్‌నర్సు సబిత, శృతి, ఫార్మసిస్టు సంధ్యారాణి, విజయలక్ష్మి, ఏఎన్ఎం సరిత, ఎల్టి స్వప్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## రైతులు హక్కుల సాధన కోసం ఉద్యమించాలి



దుగ్గొండి, జూన్ 23, (ప్రభాతవార్త)

రైతులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పోటుపడాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో సోమవారం షార్ట్‌ఫిలింతో రైతులకు ప్రొజెక్టర్‌తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటం ప్రపంచాన్ని కదిలించిందన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోక



తప్పలేదన్నారు. రైతులను చైతన్య పరచడానికి రైతు హక్కులను కాపాడుకోవడానికి షార్ట్‌ఫిలింతో అవగాహన కల్పించారన్నారు. అనంతరం గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. గ్రామ కన్వీనర్‌గా జంగ రాజిరెడ్డిని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కమిటి సభ్యులు జంగ జనార్ధన్‌రెడ్డి, గుడిపెల్లి గోపాల్‌రెడ్డి, నగనబోయిన మోహన్, ఎం.రమేష్, నాతివెంకటేశ్వర్లు, కోరబోయిన మల్లయ్య, పి.శ్రీనివాస్‌రెడ్డి, మంద చంద్రమౌళి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మల్లయ్య, రేమిడాల దామెదర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## మూడవ విడత డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ గడువు

నర్సంపేట, జూన్ 23, (ప్రభాతవార్త)



నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ మూడవ విడుత ద్వారా డిగ్రీలో అడ్మిషన్ల పొందుటకు ఈ నెల 25వ తేది వరకు గడువు పెంచడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. ఇప్పటికి మొదటి రెండు విడతలలో దోస్త్ వెబ్‌సైట్ ద్వారా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్‌లో అడ్మీషన్లు పొందిన విద్యార్థులు తేది 26 నుండి కళాశాలకు వచ్చి వారు పొందిన అడ్మిషన్ కన్ఫర్మ్ చేసుకోవాలన్నారు. కళాశాలలో బీఏ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్, బీఎస్సీ, డైరి సైన్స్ బీఎస్సీ క్రాప్ ప్రొడక్షన్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. దీనిలో భాగంగా కళాశాల అధ్యాపకులందరు ప్రతి గ్రామంలో విద్యార్థులు కలుస్తూ రోజు ప్రచారం నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోస్త్ కోఆర్డినేటర్ డా.బి.పూర్ణచందర్, స్టాఫ్ సెక్రటరి డా.సోమయ్య, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి: డిసిపి



నర్సంపేట, జూన్ 26, (ప్రభాతవార్త)

మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని వాటి వల్ల వచ్చే ప్రమాదాలు జీవితాన్ని నాశనం చేస్తాయని వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ అంకిత్‌కుమార్‌శశాంక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో మాదకద్రవ్యాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసకావద్దన్నారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధపెట్టి క్రమశిక్షణతో చదువుకొని సమాజ నిర్మాతలుగా ఎదగాలన్నారు. కొంత మంది సంఘ విద్రోహకులు చెడు అలవాట్లకు బానిసలైన వారు విద్యార్థులను చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తారని అట్లాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కోసం నిరంతరం కష్టపడాలని సూచించారు. తల్లిదండ్రులు చదువు నేర్పిన గురువులు గర్వించేలా ఎదగాలన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా మండలంలోని బిట్స్ కళాశాలలో కూడా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయనతో పాటు ఏసీపీ రవీందర్‌రెడ్డి, సిఐ రఘుపతిలు పాల్గొన్నారు.

## ఫిర్యాదు పెట్టెను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలి

నల్లబెల్లి, జూన్ 23, (ప్రభాతవార్త)



ప్రభుత్వ వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని బీసీ వసతి గృహాన్ని ఆమె పరిశీలించి ఫిర్యాదు పెట్టెను పనిచేస్తుందో లేదో అని స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణను అడిగి తెలుసుకోవడంతో పాటు ఫిర్యాదు పెట్టెను స్వయంగా పరిశీలించారు. సంబంధిత తాలం చెవిలు తహసీల్దార్ వద్ద ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడంతో పాటు ఇప్పటి వరకు ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నిర్భయంగా తమకున్న సమస్యలు బాదలను వ్రాతపూర్వకంగా ఫిర్యాదు పెట్టెలో వేయాలని ప్రతి పది రోజులకు ఒకసారి మండల తహసీల్దార్ ఫిర్యాదు పెట్టెను తెరిచి సమస్యలను పరిష్కరించే విధంగా సంబంధిత శాఖ అధికారులకు తెలియజేస్తారని ఆమె విద్యార్థులకు తెలిపారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ఉచితంగా విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి



నర్సంపేట, జూన్ 23, (ప్రభాతవార్త)

మండలంలోని కమ్మపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, వర్క్‌బుక్‌లను అమ్మ ఆదర్శ కమిటీ చైర్పన్ మోగిడే సమత పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ముందుకు పోవాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంతో పాటు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె సర్దార్, ఉపాధ్యాయులు కొంగర కవిత, బి.రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ప్రైవేటు పాఠశాలను సీజ్ చేయాలి



నర్సంపేట, జూన్ 23, (ప్రభాతవార్త)

నర్సంపేట డివిజన్‌లో అనుమతి లేని ప్రైవేటు పాఠశాలను సీజ్ చేయాలని ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్‌బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్‌నవీద్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని 25 ప్రైవేటు పాఠశాలలకు పర్మిషన్ ఉంటే, అనాధికారికంగా 14 ప్రైవేటు పాఠశాలలు అందులో ముఖ్యంగా గీతాంజలి స్కూల్, డఫోడిల్స్ హైస్కూల్ విజ్డమ్ హైస్కూల్, మదర్స్ లాండ్ హైస్కూల్ తదితరులు స్కూలు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ నిబంధలను తుంగలో తొక్కి ప్రైవేటు పాఠశాలలో యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వివరిస్తున్న కూడా స్థానికంగా ఉన్నటువంటి మండల విద్యాశాఖ అధికారులు చూసి చూడకుండా వదిలేయడం సిగ్గుచేటని వారన్నారు. నర్సంపేట పట్టణంలో అనాధికారికంగా నడపబడుతున్నటువంటి ప్రైవేటు పాఠశాలలపై స్థానిక ఎంఈవోలు విచారణ జరిపించి తక్షణమే వాటిని మూసివేసి, శాఖను తప్పుదోవ పట్టిస్తున్న అన్యూల్ యాజమాన్యాలపై చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్‌సావిత్రి, ఏఐఎస్‌బి జిల్లా కన్వీనర్, రోహిత్, ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు, పోలబోయిన రాజు, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, జూన్ 23, (ప్రభాతవార్త)

ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని వెంకటాపురం, దుగ్గొండి గ్రామాల్లో సోమవారం ఇందిరమ్మ గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. గృహ నిర్మాణానికి మేస్త్రీలు, కూలీలు డబ్బులు ఎక్కువగా తీసుకోవద్దన్నారు. గృహ లబ్ధిదారులు గృహాలను త్వరగా పూర్తి చేసి బిల్లులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో రాంరెడ్డి,



ఎంపిడివో డా.అరుంధతి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, ఏఈ శ్రావణి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలి



భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త

డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీని యువత ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం పార్టీ కార్యాలయంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను, ఆశయాలను స్మరించుకుంటూ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిషిధర్‌రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయ వాదమే పునాదిగా, సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా భారతీయ జన సంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి అఖండ భారత్ ఆదర్శంగా ప్రజల సంఘటిత శక్తి సిద్ధాంతంగా పనిచేసిన శ్యాంప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలన్నారు. దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప ధైర్యశాలీ అని కొనియాడారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన ఆయన 1953లో అనుమానస్పద పరిస్థితుల్లో జైలులో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆయన ఆశయాలు బీజేపీకి మార్గదర్శకంగా నిలిచాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకులు బట్టు రవి, పొలసాని తిరుపతిరావు, దొంగల రాజేందర్, జిల్లా నాయకులు కొంరయ్య, సామల మదుసూదన్‌రెడ్డి, మునీందర్, శీలం రాజు, మనోహర్‌రెడ్డి, కొరె సుధాకర్, ఎర్ర రాకేష్‌రెడ్డి, పొన్నం శ్రీను, పులిగుజ్జుల రాజు, ముస్కె నరేందర్, అంబటి రాజ్‌కుమార్, చల్ల విక్రమ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త



## విద్యుత్‌శాఖ ఉద్యోగుల ఫోన్‌నెంబర్‌లు

భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారుల ఫోన్‌నెబర్‌లను వినియోగదారులకు మెరుగైన సేవలను అందించటం కోసం విడుదల చేశారు. ఎస్‌ఈ ఆపరేషన్స్ భూపాలపల్లి 8712486628, డీఈ 8712486629, డీఈఈ భూపాలపల్లి 8712486656, ఏడీఈ భూపాలపల్లి 8712486705, ఏఈ భూపాలపల్లి టౌన్ 8712486670, ఏఈ భూపాలపల్లి రూరల్ 8712486679, ఏఏఈ గణపురం 8712486683, ఏఏఈ రేగొండ 8712486694, ఏడీఈ చిట్యాల 8712486682, ఏఏఈ చిట్యాల 8712486706, ఏఏఈ మొగుళ్లపల్లి 8712486716, ఏఏఈ టేకుమట్ల 8712486731, ఏడీఈ కాటారం 8712487049, ఏఈ కాటారం 8712487050, ఏఈ కొయ్యూరు 8712486739, ఏఈ మహాదేవ్‌పూర్ 8712486749, ఏఈ మహాముత్తారం 8712486754, ఏఈ పలిమెల 8712486756, ఏఓ భూపాలపల్లి సర్కిల్ ఆఫీస్ 8712486635, ఏఏఓ 8712486671 నెంబర్‌ల ద్వారా తమ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## హైస్కూల్‌లో మొక్కలు నాటిన సీఐ

భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త



డ్రగ్స్‌ఫ్రీ కార్యక్రమంలో భాగంగా సోమవారం భూపాలపల్లి పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సీఐ నరేష్‌కుమార్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల ప్రభావం గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

## ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



దుగ్గొండి, జూన్ 23, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన ఉద్యోగులందరు ఏకమై చేయి చేయి కలిపి సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఉద్యోగ రిత్యా వివిధ ప్రాంతాలలో ఉద్యోగం చేస్తున్నప్పటికి కలిసిపోయి ఉద్యోగుల అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకోవాలని తీర్మాణం చేసుకున్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో పొదుపులు చేసుకొని పరపతిని నిర్వహించుకోవాలని గ్రామానికి సంబందించిన పిల్లల చదువుల కోసం తోడ్పాటు నిరుపేదలకు అందించాలని ఏకాభిప్రాయం వ్యక్తపరిచారు. సంవత్సరానికి ఒకసారి మహాసభ నిర్వహించుకొని యోగక్షేమాలను తెలుసుకోవడంతో పాటు భవిష్యత్ కార్యక్రమాలను నిర్ణయించుకోవాలన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తాత్కాలిక అడహక్ కమిటిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ నెల 29న పూర్తి స్థాయిలో కమిటిని ఏర్పాటు చేసుకోవాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటి కన్వీనర్ ఎస్‌కె.సర్దార్, కో కన్వీనర్లుగా కొక్కుల రాజేందర్, దండు చిరంజీవి, పాలడుగుల రాజేందర్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమ్మేళనంలో బోదె ప్రభాకర్‌రెడ్డి, దండు ఉపేందర్; ఒద్దుల రవి, కత్తి రవి, నరహరి ఇంద్రారెడ్డి, దండు సదయ్య, సౌడారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఘన స్వాగతం



భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై సోమవారం భూపాలపల్లి పట్టణంకు వచ్చిన దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఘనస్వాగతం పలికారు. భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, డీసీసీ అద్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి తదితరులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు ఇస్లావత్ దేవన్, చల్లూరిమదు, ముంజాల రవీందర్, అజ్మీర జంపయ్య, పెరుమాండ్ల తిరుపతి, పిప్పాల రాజేందర్, ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి త్యాగం మరువలేనిది



నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త

శ్యామ్‌ప్రసాద్ ముఖర్జి త్యాగం మరువలేనిదని బిజెని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయంలో పట్టణ కమిటి ఆధ్వర్యంలో డా.శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ(జనసంఘ్) వ్యవస్థాపకులు వర్ధంతి బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం బూత్ 171, 172, 178, 168, 148, 151, 179 బూతులలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్యాల వినయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్యానాయక్, జిల్లా కౌనిల్ మెంబర్ పొదిల్ల రామచందర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, మహిళా మోర్చా నాయకురాలు మార్త సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ నూతన కమిటి ఎన్నిక



చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నూతన కమిటిని సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులుగా జంగిలి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా జంగిలి ప్రశాంత్ కార్యదర్శులుగా చాతల్ల గణేష్, జంగిలి పవన్, ప్రచార కార్యదర్శిగా జంగిలి భాస్కర్, కోశాధికారిగా బారపాక నవీన్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బర్ల దేవదాసు, వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, నర్మెట్ట యాదగిరి, సాదు రాజు, బొమ్మకంటి రాజు, జంగిలి కిరణ్, మాదాసి ప్రవీణ్, పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు రిటైర్డ్ ఉద్యోగుల నిరసన



భూపాలపల్లి, జూన్23, ప్రభాతవార్త

రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా తీసువచ్చే చట్టాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్యంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమంను చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను రెండు వర్గాలుగా విభజించి ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా చట్టాన్ని తీసుకువచ్చే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రిటైర్డ్ కార్మికుల నుండి సంతకాల సేకరణ చేపట్టి ప్రధానమంత్రికి పంపించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల అయిలయ్య, ఉపాద్యక్షులు గాదం పోచయ్య, నాయకులు అడుప రాజయ్య, లావూడ్యా రామునాయక్, ఠాకూర్ విక్రంసింగ్, పుప్పాల రామారావు, పి నారాయణరెడ్డి, జూనూతుల రవీందర్‌రెడ్డి, బిక్కునూరి లక్ష్మన్‌రావు, గండెశిరి రామన్న, జర్పుల ధన్‌సింగ్‌నాయక్, బండి రాజమౌళి, పోలాల తిరుపతిరెడ్డి, కరుణాకర్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి: సిఐ శ్రీనివాస్

నెక్కొండ, జూన్ 23, ప్రభాతవార్త

సైబర్ క్రైమ్‌లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండటం ద్వారా నేరాల నిరోదించవచ్చున్నారు. నెక్కొండ సిఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాంటిస్సోరి హైస్కూల్ పాఠశాలలో సోషల్ అవర్నెస్ కార్యక్రమంలో భాగంగా ట్రైని ఎస్ఐ కళ్యాణ్‌తో కలిసి విద్యార్థులకు సైబర్ క్రైమస్ సోషల్ అవర్నెస్ పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ కొత్త మధూకర్‌రెడ్డితో కలిసి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణఖు మొక్కలు అవసరమని విద్యార్థులు మొక్కలు నాటాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ తాటిపర్తి అంజన్‌రెడ్డి, డా.ఆర్‌ఆనందరావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హెడ్ కానిస్టెబుల్ అక్బర్, బి.రమేష్, స్వామి, బి.తిరుపతి, బి. అనూష, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్ ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్ బ్యూరో, జూన్23 ప్రభాతవార్త:**



గ్రీవెన్స్‌లో ప్రజలు తమ సమస్యలపై చేసుకున్న ధరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మంధిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో రెవిన్యూ అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారీ కలిసి ప్రజలనుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా గూడూరు మండలం ఏపూరు గ్రామంలోని రేకులతండాకు చెందిన బాణోత్ మోతిరాం గత 50సంవత్సరాలు నుండి సర్వే నంబర్ 664/2లో గల రెండున్నర ఎకరాల భూమిని తయ పేరు మీద పట్టా చేసిఇవ్వాలని కోరారు. మమబూబాబాద్ పట్టణంలోని కెజిబివిలో ఎస్‌కె షహీన్, పి.నాగమణి, హెడ్ కుక్ అసిస్టెంట్‌గా తాము కొంత కాలంగా పనిచేశామని, పనిచేసిన కాలానికి జీతాన్ని ఇప్పించాలని కోరినట్లు, గార్లమండల సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ కృష్ణచైతన్య తను నిరుద్యోగినని తనబ్రతకుదెరువుకు ఆధారంగా ఏదైనా ఉపాధిని కల్పించాలని కోరినట్లు, మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వంగూరి శ్రావంతి తన భర్తనుండి విడాకులు పొంది ఒంటరీగా పాపతో జీవిస్తున్నట్లు పాపను పోషించుకోవడానికి బ్రతుకుదెరువుగా ఏదేని కాంట్రాక్టు ఉద్యోగాన్ని ఇప్పించాలని కోరినట్లు, మరిపెడ మండలం నీలకుర్తి గ్రామం రేక్యాతండాకు చెందిన బాణోత్ బాలు తనకు ఉన్న భూమి సర్వే నంబర్ కొత్త పాసుపుస్తకంలో ప్రభుత్వ భూమి అని పడిందని, అదే సర్వే నంబర్‌లో పాతపాస్ పుస్తకంలో పట్టాభూమి అని ఉండేనని, నాకు నాతల్లిదండ్రుల నుండి సంక్రమించిన వారసత్వ భూమి తన తమ్ముడి పాస్‌పుస్తకంలో పట్టాభూమి అని తన పాస్‌పుస్తకంలో ప్రభుత్వ భూమిగా పడిందని సరిచేసి సమస్యకు న్యాయం చేయాలని కోరినట్లు వచ్చిన ధరఖాస్తులను స్వీకరించనట్లు ఆయన పెర్కొన్నారు. ఈసందర్భంగా వివిధ శాఖలకు సంబందించి 106ధరఖాస్తులను సంబందిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పి సిఈఓ పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూధనరాజు, హౌసింగ్ డిఈ రాజయ్య, ఏడి సర్వేల్యాండ్ నరసింహమూర్తి, డిఎం ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బిసి, ఎసినంస, ఎస్టి మైనార్టి డెవలప్‌మెంటు అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్, డిహెచ్‌ఓ మరియన్నా, డిసిఓ వెంకటేశ్వర్లు, ఎల్‌డిఎం సత్యనారాయణమూర్తి. పెన్షన్‌అధికారి శంకర్, కలెక్టరేట్ ఏఓ పవన్‌కుమార్, సిసెక్షన్ సూపరిడెంట్ వినోద్, భూభారతి కో ఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ గౌరవ అధ్యక్షులుగా ఈ.వి. శ్రీనివాసరావు ఎన్నిక


**ప్రభాతవార్త-హన్మకొండ టౌన్:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు ఎన్నికయ్యారు.సోమవారం సంఘానికి చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ అడ్వైజర్ న్యఎ.ఎస్. రావు నాయకత్వంలో వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గొలనకొండ వేణు, సెక్రటరీ మాదారపు సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి శ్రీనివాస్, హన్మకొండ డిపో చీఫ్ అడ్వైజర్ బి.ఎన్. చారీ, డిపో సెక్రటరీ విమలాకర్, వరంగల్ 1 డిపో అధ్యక్షుడు దుంపేటి యాదగిరి, సెక్రటరీ పోతరాజు రమేష్ లు కలిసి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావును ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం శాలువాతో అతన్ని ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఈ.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆర్టీసీలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి నేను పూర్తిగా అండగా ఉంటానన్నారు. వారికి ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో మంగళవారం జరుగు రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్లను శ్రీనివాసరావు నివాసంలో మరియు హనుమకొండ లోకల్ డిపో ప్రధాన ద్వారం వద్ద ఆవిష్కరణ చేశారు.

## వివాహిత అదృశ్యం

**భీమదేవరపల్లి జూన్ 23 ప్రభాతవార్త:**



ముత్తారం గ్రామానికి చెందిన వివాహిత అదృశ్యమయ్యారు. స్థానిక ఎస్సై సాయి బాబు తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన మోకిడి వరుణ్ కుమార్ ను గారేపల్లి గ్రామానికి చెందిన శ్రావణి 2016లో వివాహం జరిగింది. గత కొన్ని రోజులుగా దంపతుల మధ్య మన స్పర్ధల గొడవలు జరగడం కారణంగా ఈనెల 22న మధ్యాహ్నం 3 గంటలకు ముత్తారం గ్రామ ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయిందని అదృశ్య మహిళా తండ్రి గారేపల్లి చందర్రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు

## ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సిహెచ్ రామచందర్ ఎన్నిక

**జూన్ 23, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఈనెల 21 22 తేదీల్లో ఖమ్మంలో జరిగిన స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర 4 వ మహాసభ లో వరంగల్ రీజియన్ కు ప్రాతినిధ్యం లభించింది. భూపాలపల్లి డిపోకు చెందిన ఎడిసి సిహెచ్ రాంచందర్ కు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే వరంగల్ వన్ డిపో కండక్టర్గా పనిచేస్తున్న బి ఉపేంద్ర చారి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిహెచ్ రామచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే దీర్ఘకాలంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఉపేంద్ర చారి మాట్లాడుతూ వెంటనే పిఆర్సి ఇవ్వాలని రిటైర్ అయిన కార్మికులకు 2017 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్నారు.

## జిల్లా కలెక్టర్ కు సమ్మె నోటీస్

### జూలై 9 సార్వత్రిక సమ్మె

**జూన్ 23, ప్రభాత వార్త, సుబేదారి :**

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసును హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ కు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ సిఐటియు నాయకులు జే.శ్వేత, లీల వి.రమాదేవి, పి.పద్మ లు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని జూలై 9న సార్వత్రిక సమ్మెను జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్నట్టు కలెక్టర్ గారికి వివరించారు జిల్లాలోని కార్మిక వర్గం జూలై 9న సమ్మెలో పాల్గొంటున్నట్టు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో షాపింగ్ మాల్స్, హోటల్స్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో కనీస వేతనాలు అమలు కావడం లేదని ఈఎస్ఐపిఎఫ్ ఇవ్వడం లేదని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు పరచడం లేదని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా లేబర్ అధికారులు కనీస వేతనాలను అమలు చేయించడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి కనీస వేతనాలు అమలు అయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్ ను కోరారు.తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్యకు జూలై 9 సార్వత్రిక సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసులు సిఐటియు నాయకులు ఇచ్చారు. ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశలతో చేయించరాదని జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి: ఎస్ఐ ప్రవీణ్

**పర్వతగిరి, జూన్ 23, ప్రభాతవార్త:**




పర్యవరణ సమతౌల్యం గ్లోబల్ వార్నింగ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పర్వతగిరి ఎస్ఐ ప్రవీణ్ అన్నారు. మండల కేంద్రం లోని స్థానిక జడ్పిహెఎస్ పర్వత గిరి పాఠశాలలో హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. జనాభా పెరుగుదల అవసరాల మేరకు చెట్లను అధికంగా పెంచాల్సిన అవసరం ఉందని ప్రతి విద్యార్థి వారి వారి ఇండ్లలో చెట్లను పెంచాలని కోరారు. మండల విద్యాశ్రాఖ అధికారి గాయపు పులింగారెడ్డి మాట్లాడుతూ రాభోయు తరాలు సుభిక్షంగా ఆరోగ్యకరంగా నివసించాలంటే చెట్లు పెంచడం తప్పనిసరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్‌బాబు, మండల విద్యా వనరుల కేంద్రం సిసివో జయరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను ఖచ్చితంగా దశలవారిగా అమలు జరుగుతుంది

**మహబూబాబాద్ బ్యూరో, జూన్23 ప్రభాతవార్త:**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టి ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలను రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం దశలవారిగా ప్రతి ఒక్కటి అమలు చేసితీరుతుందని ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంధిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధి 15వవార్డులో స్థానిక సుందరయ్య నగర్ తండాలో ఇంధిరమ్మ ఇండ్లు నిర్మాణానికి ముగ్గుపోసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గృహజ్యోతి కింద 22యూనిట్లు విద్యుత్ ఉచితంగాను, 500రూ.లకు గ్యాస్‌సిలిండర్, రైతులకు రైతుబంధు నగదు వారిఖాతాలో జమా, ఇంధజరమ్మ ఇండ్లు ఇవ్వడం ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వస్తుందని అన్నారు. త్వరలో మహిళలకు 2500 రూపాయలు ఆర్థిక సహాయం చేయాలనే హామీ పథకాన్ని అమలు చేయనున్నదని సూచించారు. ఈకార్యక్రమంలో మైనార్టి సెల్ జిల్లా అద్యక్షులు ఖలీల్, ఎస్టి సెల్ ఎస్టిసెల్ జిల్లా అద్యక్షులు బోడ రవి, మాజీకౌన్సిలర్ ఎడ్ల రమేష్, బిసి సెల్ నాయకులు లింగాల వీరభద్రం, మంజాల రాజేందర్, చెన్నా సీతారాములు, చెన్నూరి విజయలక్ష్మి, బోడరాము, అల్లి దుర్గేష్, వెంకన్న, తదితరులున్నారు.

## అతిధి అధ్యాపకులు తో అర్హత గల నిరుద్యోగ ఎం ఈ డి విద్యార్థులకు నష్టం లేదు

**ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 23:**

అతిది అధ్యాపకుల వల్ల ఏం ఈ డి విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగదు అని హన్మకొండ ప్రభుత్వ విద్యా కళాశాలలోని అతిధి అధ్యాపకుల బృందం వార్త దిన పత్రికకు వివరణ ఇచ్చారు. సోమవారం అతిధి అధ్యాపకులు తో అర్హత గల నిరుద్యోగ ఎం ఈ డి విద్యార్థుల భవిత గోవిందా అనే వార్తకు స్పందన ఇచ్చారు. గత 12 సంవత్సరాలనుండి ప్రభుత్వ విద్యా కళాశాల లో విద్యా ప్రమాణాలు విరాజిల్లు తున్నాయి.సెల్ఫ్ సెంటర్ మా వల్ల పోలేదు, మా హయం లో యూ పి పి స్ సి జరిగాయి అని అన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

గార్ల, జూన్23 ప్రభాతవార్త:

జులై9న దేశవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండ్ల అప్పిరెడ్డి, మండల అధ్యక్షులు పిడమర్తి దాసు పిలుపునిచ్చారు. సోమవారం ఎంపిడిఓ మంగమ్మకు సమ్మె నోటీసులను అందించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రీన్‌చానల్ ద్వారా పంచాయతీ కార్మికులకు వేతనాలు అందిస్తామని చెప్పి మూడు నెలలైనా జీతాలు అందించకపోవడంతో ఈనెల27న ఛలో హైదరాబాద్ కమీషనర్ కార్యాలయం ముందు దర్నాకు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొనాలని కోరారు. 51జీఓ రద్దుకై కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న లేబర్‌కోడులను సవరణ చేయాలని, గ్రీన్ చానల్ ద్వారా కార్మికులకు ప్రతినెల వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్మికులు అకారపు కిరణ్, శ్రీను, కోటేశ్వరీ, వీరస్వామి, భద్రు, అశోక్, ప్రవీణ్, నరేష్, ప్రేమ్, రాజు, బంగారయ్య, తదితరులున్నారు.

## యాజమాన్య పద్ధతులు అవలంభించి అధికదిగుబడులు సాధించాలి

గార్ల, జూన్23 ప్రభాతవార్త:



ప్రత్తిపంటలో సరియైన యాజమాన్య పద్ధతులు అవలంభించి, సకాలంలో కలుపు నివారణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. సోమవారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలో ప్రత్తిక్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు సమగ్ర సస్యరక్షణ చర్యలు, సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రసాయ ఎరువులు అతిగా వాడకుండా వాటి స్థానంలో సేంద్రీయ ఎరువులను వాడాలని, ఆఖరిదుక్కిలో జింకుసల్ఫేట్‌ను కాంప్లెక్స్ ఎరువులతో కలపకుండా విడిగా ఎకరాకు 20కెజీలను వాడాలని సూచించారు. భూములలో భాస్వరం నిల్వలు అధికంగా నిల్వఉండి మొక్కకు అందుబాటులో లేకుండా ఉందని, వాటిని కరిగించి మొక్కకు అందుబాటులోకి తెచ్చే విధంగా పాస్ఫోబాక్టిరియాను తప్పక వాడాలని, కలుపు మందులను పిచకారి చేసేముందు తగిన జాగ్రత్తలు వహించాలని, సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ చర్యలు, సూచనలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు, తదితరులన్నారు.

## కేయూ వీసీని కలిసిన ఎన్జీవోసంఘం బాధ్యులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :



కేయూ ఎన్‌జీఓ నూతన కార్యవర్గ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొ.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.రాంచంద్రంని మర్యాద పూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్య లపై వివరించారు. వీసీ, రిజిస్ట్రార్‌ని కలిసిన వారిలో ప్రెసిడెంట్ బూర నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ యునస్, ఆర్గనైజషన్ సెక్రటరీ ఏతిరాజుల సతీష్ బాబు, రిక్రియేషన్ సెక్రటరీ తోట ప్రభాకర్, కోశాధికారి తాటి దామోదర్, బి.కృష్ణవేణి ఉన్నారు.

## రోడ్లపై పశువులు తిరిగితే గోశాలకే..!

కాటారం, జూన్ 23, ప్రభాతవార్త:

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి కూడలిలలో రోడ్లపై పశువులు తిరిగితే మూడు రోజుల పాటు వేచి చూసి గోశాలకు తరలించడం జరుగుతుందని గ్రామ పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సోమవారం ప్రకటనలో పేర్కొన్నాయి. రోడ్లపై పశువులు తిరగడం మూలంగా వాహనదారులకు తీవ్ర ఆటంకాలు అవడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కావున సంబంధిత పశు యజమానులు ఇట్టి విషయాన్ని గమనించి అధికారులకు సహకరించడంతో పాటు పశువులను రోడ్లపై తిరగనివ్వకుండా ఇంటి వద్దనే కట్టివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో ప్రమాదాల నివారణకు పాటుపడిన వారవుతారని తెలిపారు.

## కేయూ భూములను కేటాయించవద్దని వీసీకి వినతి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పరిపాలన భవనంలో యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు యూనివర్సిటీ పాలకమండలి ఆమోదం తెలిపిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేతలు వైస్ ఛాన్సెలర్ కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ బిఆర్ఎస్వీ కెయు ఇంచార్జి జెట్టి రాజేందర్, డిఎస్ఎ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్, కో-కన్వీనర్ శివ, పిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జయసూర్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మహేష్, బిఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షులు శివ, ఎఐడిఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి చెందిన పదిహేను ఎకరాల భూములను ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి ఆమోదించిన నిర్ణయాన్ని యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తున్నామని, విద్యార్థుల అభిప్రాయం తీసుకోకుండా యూనివర్సిటీ అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని అమోదించడం సరైన నిర్ణయం కాదని, ఈ నిర్ణయాల పట్ల యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల ఆగ్రహానికి గురికాకపోరని, యూనివర్సిటీ అవసరాలు, భవిష్యత్తులో కొత్త భవనాల నిర్మాణం దృశ్య యూనివర్సిటీకి చెందిన భూములను యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కి ఇవ్వవద్దని వారన్నారు. ఈ విషయంపై యూనివర్సిటీ అధికారులు వెనక్కి తగ్గనియెడల రానున్న రోజుల్లో యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, యూనివర్సిటీ భూములను కాపాడు కుంటామని వారు తెలిపారు.

## యూనివర్సిటీ భూమిని కేటాయిస్తే పోరాటాలు తప్పవు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 23 ప్రభాతవార్త :



ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటుకు కేయూ భూములను కేటాయిస్తే ఆందోళనలు తప్పవని కేయూ పరిశోధక విద్యార్థులు హెచ్చరించారు. సోమవారం యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ లో వీసి కే.ప్రతాప్ రెడ్డికి పరిశోధక విద్యార్థులు భూమి ఇవ్వద్దని వినతిపత్రం అందజేశారు. భవిష్యత్తు తరాలకు యూనివర్సిటీ భూములు పరిశోధనలు చదువుకోసం చాలాఅవసరం ఉందని, దాని గురించి ఆలోచించకుండానే ఇప్పటికే కొన్ని (పోలీసు, సిఆర్పిఎఫ్, మిషన్ భగీరథ) శాఖలకు భూములు ఇచ్చారని, కేటాయించిన భూమి కంటే ఎక్కువ స్థాయిలో భూమిని ఉపయోగించు కున్నారని, వారిఆధీనంలో ఉన్న భూమిని కేయూ స్వాధీనం చేసుకోవాలని, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేయడం కోసం కేయూ చుట్టుపక్కల ప్రభుత్వ భూమి ఉందని దాని సేకరణ వదిలిపెట్టి కేయూలో ఏర్పాటు చేస్తామనడం సరైంది కాదని, వందల ఎకరాల భూమి కొంతమంది భూ ఆక్రమణదారులు ఆక్రమించుకున్నారని, వారినుంచి భూమిని స్వాధీనం చేసుకొని అందులో ఏర్పాటు చేయాలని, ఇప్పటికే కొంతమంది కేయూ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసినప్పటికీ వారిమీద చర్యలు శూన్యమని, భవిష్యత్తు తరాలకు భూమిని లేకుండా చేసేందుకు కోసం చేస్తున్న కుట్రలను ఆపాలని, కాకతీయ యూనివర్సిటీ భూములను పరిరక్షించాలని, భూమి కేటాయింపును ఉపసంహరించుకోవాలని వినతిపత్రంలో కోరారు. యూనివర్సిటీ భూమిని కేటాయిస్తే మాత్రం పోరాటాలు తప్పవని తెలిపారు. పీహెచ్డీ రెన్యువల్ ఫీజులను తగ్గించాలి. పెంచినా పీహెచ్డీ రెన్యువల్ ఫీజులను తగ్గించి గతంలో ఉన్న ఫీజునే అమలు చేయాలని ఫీజుపెంపుతో విద్యార్థులపై భారం పడుతుందని ఇప్పటికే చాలామంది విద్యార్థులు ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, పెంచిన ఫీజులను తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పరిశోధక విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు డి.తిరుపతి, కేతపాక ప్రసాద్, బొచ్చు తిరుపతి, ఆర్.నరేష్, కే.సుమన్, బొస్క నాగరాజు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నేడు రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

### రైతు భరోసా విజయోత్సవ సంబురాలు

నెల్లికుదురు, జూన్ 23, ప్రభాతవార్త:



రైతులకు వానాకాలం 2025 రైతు భరోసాను ప్రభుత్వం విజయవంతంగా అందచేసిన శుభసందర్భంగా నేడు రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి ప్రత్యేక కార్యక్రమం ఉన్నందున, మండ లంలోని రైతులకు అవకాశం కల్పించ దానికిగాను నెల్లికుదురు, మునిగలవీడు, ఆలేరు రైతు వేదికల్లోని విడియో కాన్ఫరెన్సు ద్వార సాయింత్రం 5గంటలకు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి యాస్మీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓలు వల్లంల ప్రవీణ్, ఇస్లావత్ రవి నాయక్, అడ్డగట్ల ప్రతిభ, రాంపెల్లి చందన తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం

గార్ల, జూన్23 ప్రభాతవార్త:



రైతులకు, ప్రజలకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్ ఏఈ మహేంద్రబాబు అన్నారు. మండల కేంద్రం పరిధి జీవంచిపల్లిలో విద్యుత్ సిబ్బందితో 100కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అధికలోడ్ లోడ్ పడుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్ పలుమార్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. దీనికి అదనంగా సుమారు 5లక్షల రూపాయల వ్యయంతో 100కెవి మరో ట్రాన్స్‌ఫార్మర్ను కొత్తగా ఏర్పాటు చేసినట్లు ఏఈ తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ ఫోర్‌మెన్ సిబ్బంది, సిరిపంగి నరేష్, గ్రామస్తులు తదితరులున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా బలిదాన్ దీవస్

గార్ల, జూన్23 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూరి విమల్‌కుమార్ జైన్ ఆధ్వర్యంలో బలిదాన్ దీవస్ ఘనంగా నిర్వహించారు. బలిదాన్ దీవస్ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి జనసాంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసంద ర్భంగా విమల్‌కుమార్ మాట్లాడుతు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ దేవానాయక్, తదితరులున్నారు.

## ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

*కొత్తగూడ జూన్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ ఈ దేశంలో రెండు జెండాలకు రెండు విధానాలకు చోటు లేదని నినదించిన వ్యక్తి మన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. అంతే కాకుండా ఆర్టికల్ 370 రద్దు చేయాలని, కొట్లాడిన మొట్ట మొదటి దేశభక్తుడు కూడా ఆయనే అని అన్నారు. ఆయన కన్న కలలను మన ప్రధాని నరేంద్ర మోడీ సాకారం చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో



వనబంధు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడా నవీన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి, జిల్లా నాయకులు తోటకురి మధు, గంగాపురం భిక్షపతి,స్వామి నాయక్, యాకయ్య, పెనుక రామన్న, సుమన్ నాయక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రదానోపాధ్యాయుల సమావేశం

*గంగారం జూన్ 23ప్రభాతవార్త*

విద్యావనరుల కేంద్రం లో ఎమ్ ఈ ఓ ఆద్వర్యంలో సోమవారం మండలం పరిధిలో ఉన్న పాఠశాల హెడ్ మాస్టర్ లకు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా,ఎమ్ ఈఓ,ఆరోజు రమాదేవి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో పరిశుభ్రత పాటించాలి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారికి తెలంగాణ ప్రభుత్వం అందించిన బుక్స్,తో పాటు దుస్తులను ప్రతి ఒక్కరికి అందజేయాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని వారికి సూచించారు ఈ



సమావేశంలో కాంప్లెక్స్ గెజిటెడ్,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్స్ పాల్గొన్నారు

## జడ్.పి.హెచ్. ధర్మసాగర్ లో లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం

*ప్రభాతవార్త విద్యా విభాగం హన్మకొండ జూన్ 23:*



జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో ఎస్సీ ఈఆర్టీ వారిచే ప్రతి సంవత్సరం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే విద్యార్థుల ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ ల నామినేషన్స్ కోసం లైవ్ ఇంటరాక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు . దీనికి సైన్స్ ఉపాధ్యాయులు కవిత, సురేష్ లు సమన్వయకర్తలు గా వ్యవహరించారు. మైక్రో బయాలజీ ఆచార్యులు డాక్టర్ చాంద్ మాట్లాడుతూ సుస్థిర పర్యావరణం,రోబోటిక్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఆటోమేషన్, బయోటెక్నాలజీ వ్యవసాయం గ్రామీణాభివృద్ధి, ప్రజారోగ్యం లాంటి రంగాలలో వినూతనంగా ప్రజల ఉపయోగార్థం ఎలాంటి సైన్స్ ప్రాజెక్టు చేయవచ్చు అనే అంశాల నిజ ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ, ఇన్స్పైర్ అవార్డుల కోసం పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టు తయారు చేయడం వల్ల వారిలో శాస్త్రీయ అభిరుచి, శాస్త్రీయ దృక్పథం పెంపొంది ప్రశ్నించే తత్వం,రీసెర్చ్ మెథడాలజీ,సృజనాత్మకత జట్టులో పనిచేసే భావన పెరుగు తుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ కిరన్మయి, రామకృష్ణ ,సుధీర్ రెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు ఆసరాగా నిలిచిన డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ

*ప్రభాతవార్త సుబేదారి:*



సోమవారం రోజు తల్లితండ్రులు లేక అనాథలుగా మారిన ఇద్దరు అబ్బాయిలను, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హనుమకొండ ఆధ్వర్యంలో సాయి స్పందన హై స్కూల్, వివేకానంద నగర్ లో జాయిన్ చేసారు. ఈ కార్యక్రమం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారం తో జరిగింది మరియు ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ లు సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ క్షమా దేశ్ పాండే హనుమకొండ, సాయికుమార్ వరంగల్ పాల్గొన్నారు.

## పాత్ వేలు లేని పరకాల ప్రధాన రోడ్లు

*( పరకాల ప్రభాత వార్త)*

నియోజకవర్గ కేంద్రమైన పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్లకు పాత్ వేలు నిర్మించకపోవడంతో అక్రమ వ్యాపారాలు వారికి పాత్ వేలు అడ్డాలుగా మారిపోయాయి. ఎన్నో ఏండ్లుగా పరకాల ప్రధాన రహదారులను 100 ఫీట్లు వెడల్పు చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేయడం గమనార్హం.అయితే రాజకీయ పార్టీల నేతలు చట్టంలో ఇరుకున్న 100 ఫీట్ల రహదారి ఎట్టకేలకు 80 ఫీట్ల ఒప్పందంతో రూపందాల్చింది.దాంతో నూతన బీటి రోడ్డు వేశారు. ఈ క్రమంలో కొన్నాళ్లకు రోడ్డు మధ్యలో డివైడర్ లు నిర్మించారు. వాటిలో మొక్కలు పెంచి సుందరీకరించే క్రమంలో మొక్కలు నాటారు. దానిని సంరక్షి ంచాల్సిన వారు వాటి ఆలనా పాలన చూసుకోకపోవడం కేవలం డివైడర్ లు గానే మిగిలిపోయాయి. ఇలాంటి చర్యలతో పాటు ప్రధాన రహదారులైన పరకాల హన్మకొండ, పరకాల భూపాలపల్లి, పరకాల హుజరాబాద్, పరకాల అంబాల రూట్లలో రహదారికి ఇరువైపుల పాత్ వేలు నిర్మించాల్సి ఉండగా ఆర్ అండ్ బి అధికారులు గానీ, పురపాలకంగానీ ఇన్నేళ్లుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం. రోజురోజుకు విస్తరిస్తున్న పరకాల పురపాలక పట్టణం, నిత్యం రాకపోకలు కొనసాగించే ప్రయాణికులతో రద్దీ పట్టణ రహదారులు విలసిల్లుతున్నాయి. పాత్ వేలు నిర్మించకపోవడంతో రోడ్డుకిరువైపులా స్థలం చిరు వ్యాపారుల కబ్జా కోరల్లో చిక్కుకుంది. కాగా ప్రధాన రహదారుల వెంట ఉన్న భవనాలలో అద్దెకు ఉన్నవారికి ఎదుటనే చిరు వ్యాపారులు కబ్జా చేసి తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారం కొనసాగిస్తూ ఎలాంటి అద్దె లేకుండా వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వేలాది రూపాయలు అద్దె చెల్లిస్తూ రహదారి వెంట ఉన్న వ్యాపారులు దివాళ తీస్తున్నారు. నెలకో భవనం మూతపడి ఖిఅద్దెకు ఇవ్వబడునుఖి అనే బోర్డు వేలాడుతూ కనిపించడం విచారకరం. ఇప్పటికే పరకాలను జిల్లా చేయాలని పరకాల ప్రాంతవాసులు ఆందోళనలు చేసినా ఫలితం లేకుండా పోయింది. దాంతో రోడ్డు విశాలంగా మారి వాహనదారులకు, పాదాచారులకు, ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండా అవుతుందని త్వరితగతిన పాత్ వేల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతయినా ఉందని పలువురు అంటున్నారు.






## బిజెపి ఆధ్వర్యంలో బలిదాన్ దివస్

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*



బిజెపి మండలశాఖ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను సోమవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్యాంప్రసాద్‌ముఖర్జీ చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నతో పాటు గుగులోతు రాంబాబు, వెంకటేశ్వర్లు, మల్లయ్యగౌడ్, నాగరాజు, లక్ష్మణ్, శ్రీశైలం, అనిల్, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్లబండి బోల్తాపడి గాయాలు

*గూడూరు, జూన్ 23, ప్రభాతవార్త*

మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదితండా సమీపంలో ఎడ్లబండి బోల్తా పడి అదే తండాకు చెందిన భూక్య సునీతకు గాయాలయ్యాయి. వ్యవసాయపనులు ముగించుకొని ఇంటికి వెళుతున్న క్రమంలో ఎడ్లు బెదిరి బండి బోల్తాపడినట్లు తెలిపారు. కాగా సునితను వెంటనే గూడూరు సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## డిగ్రీ ప్రవేశాలకు ముగియనున్న గడువు

*కేసముద్రం, జూన్ 23, ప్రభాతవార్త*

డిగ్రీ కోర్సులో ప్రవేశాలకు ఈనెల 25 వరకు మాత్రమే అవకాశముందని కేసముద్రం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి రాజు తెలిపారు. గత సంవత్సరమే కేసముద్రంలో ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో బి కాం, బిఎ, బిఎస్సీ, బిజడ్‌సి విభాగాల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని, అడ్మిషన్ల కొరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న దోస్త్‌లో కేసముద్రం డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు

## కేసముద్రంలో ముఖర్జీ వర్ధంతి

*కేసముద్రం, జూన్ 23, ప్రభాతవార్త*

జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్‌ముఖర్జీ 72వ వర్ధంతిని బిజెపి ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ కాశ్మీర్ కొరకు శ్యాంప్రసాద్‌ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేసారని, నేడు కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగంగా ఉందంటే ముఖర్జీ బలిదానమే కారణమన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన ముఖర్జీ గొప్ప జాతీయవాది అన్నారు. 370 ఆర్టికల్‌ను రద్దు చేసి నరేంద్రమోడీ ప్రభుత్వం ముఖర్జీకి ఘన నివాళి అర్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు పోదిల నర్సింహరెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్, బోగోజు నాగేశ్వరచారి, గాంధీ వెంకట్‌రెడ్డి, బోనగిరి ఉపేందర్, మల్యాల రాములు, బచ్చు లక్ష్మీనారాయణ, జుజ్జూరి వీరభద్రాచారి, చంద్రకళ, మధుకర్ పాల్గొన్నారు.



# వైద్య కళాశాలలో అవసరాలపై ప్రతిపాదనలను సిద్ధం చేయాలిలి

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారదర**

*నర్సంపేట, జూన్ 23, ప్రభాతవార్త*

నర్సంపేట వైద్య కళాశాలలో వసతులు సిబ్బంది నియామకం ఇతర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అధికారులను ఆదేశించారు. సోమవారం నర్సంపేట మెడికల్ కాలేజీలో కళాశాల వర్యవేక్షకులు, ప్యాకల్టీలతో కలెక్టర్ సమావేశమై కళాశాల సమర్థవంతంగా నిర్వహించుటకు కావలసిన సిబ్బంది నియామకం ఇతర అవసరాల గురించి చర్చించి వెంటనే ప్రభుత్వానికి మంజూరి నిమిత్తం ప్రతిపాదనలు పంపుటకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర



వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 34 వైద్య కళాశాలలో అవసరాలు, వసతులను కల్పించుటకు 34 వైద్య కళాశాలలో అవసరాలు, వసతులను కల్పించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు రాష్ట్ర స్థాయిలో కమిటీని వేసి ఆయా జిల్లాల మెడికల్ కాలేజీలకు కలెక్టర్లను ఇంచార్జిగా నియమించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల నిర్వహణకు అత్యవసరంగా ఆపరేషన్ థియేటర్ కావలసిన పరికరాలు ఏర్పాటు చేస్తామని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలన్నారు. మెడికల్ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ నిర్వహణకు అవసరమగు వసతులు, పరికరాలు, సిబ్బంది తదితర అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్లో పూరించి వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని తద్వారా అధికారులు మెడికల్ కాలేజీలో క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరాలను కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాంబశివరావు, కళాశాల సూపరింటెండెంట్ డా.మోహన్‌దాస్, ఫ్యాకల్టీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ సత్యశారద

**-సిమెంట్, ఐరన్ డిస్ట్రిబ్యూటర్‌లతో సమీక్ష నిర్వహిస్తాం**

***-జిల్లా కలెక్టర్ సత్యశారద***

నల్లబెల్లి, జూన్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణానికి సంబంధించిన లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యశారద లబ్ధిదారులకు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని సద్వినియోగ పరుచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉపాధిహామీ జాబ్‌కార్డు లేకపోవడంతో వారికి వెంటనే జాబ్‌కార్డును అందించాలని స్థానిక ఎంపిడివో నర్సింహామూర్తిని ఆమె ఆదేశించారు. అనంతరం పనులతో పాటు సమస్యలను





లబ్ధిదారులను, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణ పథకం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు రోజు రోజుకు సిమెంట్ ఐరన్ ధరలు పెరుగుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో దీనిపై స్పందించిన ఆమె సంబంధిత సిమెంట్ ఐరన్ డిస్ట్రిబ్యూటర్‌తో త్వరలో సమీక్ష నిర్వహించి ధరల నియంత్రణ కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఉపాధిహామీ జాబ్ కార్డు ఉన్నట్లయితే కుటుంబ సభ్యులే తాపిమేస్త్రీలకు ఇంటి పనిని చేసుకున్నట్లయితే వారికి వంద రోజులకు సంబంధించి భార్య భర్తలకు రోజుకు 300 చొప్పున ఇద్దరికి కలిపి 600 రూపాయలు ఉపాధి కూలి మాదిరిగా ప్రభుత్వం అందిస్తుందని ఆ డబ్బులు వంద రోజుల్లో 60వేల రూపాయలుగా లబ్ధిదారులకు అంది గృహ నిర్మాణానికి ఆర్థికంగా చేదోడుగా ఉంటుందని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం సంబంధిత అధికారులను గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆమె ఆదేశించారు. వీరి వెంట జడ్పి సీఈవో రామ్‌రెడ్డి, ఎస్సీ వసతి గృహాల జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, హౌజింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహామూర్తి, మండల పంచాయతీ అధికారి పి.రవి, హౌసింగ్ ఏఈ శృతి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్

**-బీసీ వసతి గృహాల జిల్లా అధికారిపై ఆగ్రహం**

**-విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు**

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

*నల్లబెల్లి, జూన్ 23, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ భవనాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారద సోమవారం పరిశీలించి విద్యార్థులతో మాట్లాడటంతో పాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక వార్డెన్ రాకేష్‌తో పాటు మాట్లాడిన జిల్లా కలెక్టర్ విద్యార్థుల సంఖ్యను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్షణమే బీసీ వసతి గృహం పూర్తి మరమ్మత్తులు అయిన తర్వాతనే విద్యార్థులను భవనంలో ఉంచాలని అప్పటి వరకు మండల కేంద్రంలోని ఎస్సీ, బాలుర వసతి గృహంలో విద్యార్థులకు వసతి ఏర్పాటు చేయాలని సంబంధిత జిల్లా అధికారి భాగ్యలక్ష్మిని ఆదేశించారు. సమస్యలతో కూడిన బీసీ వసతి గృహం గురించి సంబంధిత బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత బీసీ సంక్షేమ శాఖ వసతి గృహంపై కన్నెత్తయిన చూడకపోవడంతో ఆమెపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి బీసీ సంక్షేమ మంత్రికి ఫిర్యాదు చేస్తానని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. సమస్య తెలుసుకోవడానికి



సమస్య పరిష్కారం కోసం తాను వస్తున్నట్లు తెలిసినా బీసీ వసతి గృహాల జిల్లా అధికారి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలించడానికి రాకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నోటీసులు జారి చేస్తామన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దని తక్షణమే సంబంధిత ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని పరిశీలింప చేసి మరమ్మత్తులు చేయాల్సిందిగా ఆమె ఆదేశింప చేశారు. అప్పటి వరకు విద్యార్థులను ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీరి వెంట జడ్పి సీఈవో రాంరెడ్డి, ఎస్సీ వసతిగృహాల జిల్లా అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో నర్సింహామూర్తి, మండల పంచాయతీ అధికారి పి.రవి, హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి, స్థానిక హాస్టల్ వార్డెన్ రాకేష్ తదితరులు ఉన్నారు.

***మండల కేంద్రంలో దోమల నివారణ చర్యలు చేపట్టండి....***

బాలుర వసతి గృహాన్ని పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ సత్యశారదకు స్థానికులు నల్లబెల్లి మండల కేంద్రంలోని బస్టాండు ప్రాంగణం చుట్టు డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో పాటు ఆక్రమణకు గురికావడంతో దోమలకు నిలయమంగా మారి ఇబ్బందులకు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక ఎంపిడివో నర్సింహామూర్తితో వెంటనే దోమల నివారణ చర్యలు చేపట్టి డ్రైనేజిలో కూడుకుపోయిన వ్యర్థాలను తొలగించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. డ్రైనేజి ఆక్రమణకు గురవుతుండటంపై స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణతో వెంటనే డ్రైనేజి ఆక్రమించుకున్న వారికి నోటీసులు అందించి ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. వీరి వెంట వివిధ శాఖల అధికారులు స్థానికులు ఉన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే చెన్నారావుపేట అభివృద్ధి

**-కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది**



*చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త*

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చెన్నారావుపేట మండలం అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో సోమవారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉండి మండలానికి ఎన్నో అభివృద్ధి నిధులు తెచ్చానన్నారు. పది తండాలకు బీటీ రోడ్లు అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయించానన్నారు. అంతేగాక ఖానాపురం, చెన్నారావుపేట తండాల ప్రజలు, రైతుల ఎన్నో ఏండ్ల కళ సార్థకతం చేశామన్నారు. పాఖాల వట్టెవాగుపై బ్రిడ్జి మంజూరి చేయించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అలాంటి బ్రిడ్జి పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిలిచిపోవడం విచారకరమన్నారు. 18 నెలలు అధికార పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికి మండలానికి చేసిందేమి లేదన్నారు. ఒక చెన్నారావుపేటకే కాకుండా నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం వస్తుందన్నారు. ఇందుకోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటీసి పత్తినాయక్, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపిపి జక్క అశోక్, నాయకులు తూటి శ్రీనివాస్, భద్రునాయక్, కుండె మల్లయ్య, విజయరామరాజు, స్వామినాయక్, విజేందర్‌రెడ్డి, అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు మంజూరి కాలేదని రోడ్డుపై నిరసన

*చెన్నారావుపేట, జూన్ 23, ప్రభాతవార్త*



తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి కాలేదని ఓ వ్యక్తి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో నెలకొంది. ఈ మేరకు మండలంలోని చెరువు కొమ్ముతండా గ్రామ శివారు వాల్యతండాకు చెందిన బోడ రమేష్ అనే వ్యక్తి ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి కాకపోవడంతో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్నానన్నారు. ఇల్లు మంజూరికి తాను పూర్తిగా అర్హుడిని అన్నారు. అలాంటిది తనకు ఇల్లు మంజూరి చేయక సొంత పార్టీ నాయకులే అన్యాయం చేశారన్నారు. పలుమార్లు నాయకులకు చెప్పినా నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తనకు ఇల్లు మంజూరి చేయాలని లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు.